
ఆంధ్రజ్యోతి
www.andhrajyothy.com
నిజామాబాద్
20 శనివారం 12 ఆగస్టు 2017



ఉద్యాన, పట్టు పరిశ్రమల్లో..

లక్ష్యాలను పూర్తిచేయాలి



- ఆసక్తిగల రైతులను గుర్తించి, సహకారాన్ని అందించాలి
- తక్కువ స్థలంలో ఎక్కువ లాభాలు పొందేలా చూడాలి
- లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి
- సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశం
- హరితహారం టార్గెట్‌ను పూర్తి చేయాలన్న యోగిత

.....వివరాలు 7లో..

ఆర్మూర్-ఆదిలాబాద్ రైలు మార్గానికి

మోక్షమెప్పుడో?

7లో



ఆర్మూర్-ఆదిలాబాద్ రైలు మార్గం ఏర్పాటుపై కదలిక కనిపించడం లేదు. ఆరు నెలల క్రితం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో చేపట్టాలని నిర్ణయించినప్పటికీ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి. ఈ అంశాన్ని ఆదిలాబాద్ ఎంపీ నగేష్ లోక్‌సభలో ప్రస్తావించగా.. రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు చేయలేదని, ఆ కంపెనీ ఏర్పాటు చేస్తే ఆర్మూర్-ఆదిలాబాద్ రైలు మార్గంపై నిర్ణయం తీసుకుంటామని రైల్వే శాఖ సహాయ మంత్రి రాజన్‌గోహెన్ వెల్లడించారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తేనే ముందుకెళ్తామని కేంద్ర మంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఈ రైలు మార్గంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే..

◆ ఆర్మూర్


ఆర్మూర్-ఆదిలాబాద్ రైలు మార్గంపై నీలినీడలు

జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటులో జాప్యం

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే నిర్ణయం తీసుకుంటామన్న కేంద్రం

లోక్‌సభలో కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి రాజన్‌గోహెన్ వెల్లడి

రెవెన్యూ!



- జిల్లాలో ఇక పకడ్బందీగా రెవెన్యూ రికార్డుల నిర్వహణ
- గ్రామగ్రామాన తిరుగుతూ సర్వే నిర్వహిస్తున్న అధికారులు
- త్వరితగతిన రికార్డులన్నీ సరిచేస్తున్న బృందం సభ్యులు
- అక్టోబరులోపు పూర్తి కానున్న సర్వే

7

యువతా.. మేలుకో!

11



- యువతా.. నీదే దేశ భవిత
- ఒత్తిడిలో చెడు అలవాట్లకు బానిస
- కొరవడుతున్న తల్లిదండ్రుల పర్యవేక్షణ
- పొంచి ఉన్న ముప్పు
- నేడు ప్రపంచ యువజన దినోత్సవం

కామారెడ్డిలో రణరంగం

- కోదండరాం అమరుల స్ఫూర్తి యాత్ర భగ్నం
- యాత్రను అడ్డుకునేందుకు రైతుల ముసుగులో తరలివచ్చిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- కోదండరాం రాకముందే సభా వేదిక కూల్చివేత
- పలుమార్లు ఇరువర్గాల మధ్య తోపులాట, ఘర్షణ
- విద్యార్థి సంఘాల నాయకులు, పోలీసులకు గాయాలు -8లో



ప్రొఫెసర్ కోదండరాంను అరెస్టు చేసి, హైదరాబాద్‌కు తరలిస్తున్న పోలీసులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

జిల్లాలో మీజిల్స్, రూబెల్లా టీకాల నిర్వహణకు పక్కా ప్రణాళిక

• రమేష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో



జిల్లాలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా మీజిల్స్ , రూబెల్లా టీకాలు వేయించాలి. ఆగష్టు 17 నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. మొదటి రెండు వారాలు పాఠశాలలు, రెండు వారాలు అంగన్‌వాడీ సెంటర్లు, చివరి వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు వేయనున్నాం. అందుకు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సులు నిర్వహించి, సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి: మీజిల్స్, రూబెల్లా అంటే ఏమిటి? దాని ప్రభావం ఎలా ఉంటుంది?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: ఇమ్యునైజేషన్‌లో భాగంగా మీజిల్స్ (తట్టు) అనే వ్యాధికి టీకాలు వేస్తున్నాం. రూబెల్లా అనే వ్యాధిని డబ్ల్యూహెచ్‌వో కొత్తగా గుర్తించింది. ఇది వరకే ఈ కార్యక్రమాన్ని కొన్ని రాష్ట్రాల్లో ప్రారంభించింది. రెండో విడత రాష్ట్రంలో ప్రారంభించనున్నారు. దీని ప్రభావంతో గర్భిణులకు పుట్టబోయే శిశువు అవిటితనంతో జన్మించే ఆస్కారం ఉంది.

ఆంధ్రజ్యోతి: ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయి? ఈ వ్యాధి ఎవరికి సోకుతుంది?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: మీజిల్స్ వ్యాధి తీవ్రమైన అంటువ్యాధి. ఈ వ్యాధి సోకడం వల్ల 5 ఏళ్ల పిల్లలకు డయేరియా, న్యుమోనియా, మెదడు సంబంధితవ్యాధుల రుగ్మతలకు కారణమై మరణాలు సంభవిస్తాయి. గర్భిణులకు సోకడం వల్ల శిశువు మృతి చెందే ప్రమాదంతో పాటు తరచు అబార్షన్ జరగవచ్చు.

ఆంధ్రజ్యోతి: ఆర్మూర్ రెవెన్యూ డివిజన్‌లో ఎంత మంది పిల్లలను గుర్తించారు?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో లక్ష 18 వేల 629 మంది 9నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలను గుర్తించాం.

ఆంధ్రజ్యోతి: టీకా పంపిణీ షెడ్యూలు ఎలా నిర్వహించారు? అందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: కార్యక్రమ నిర్వహణ కోసం మొదటి రెండు వారాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, తదితర ప్రాంతాల్లో టీకాలు వేస్తాం. మూడు, నాలుగు వారాల్లో బడి బయట పిల్లలకి, దూర ప్రాంత పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేసేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. సమీపంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లు, సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీకాలు వేస్తాం. అందుకు అంగన్ వాడీ, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలను ముగ్గురిని ఒక బృందంగా ఏర్పాటు చేస్తున్నాం. ఇదివరకే అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం

ఆంధ్రజ్యోతి: ఆర్మూర్ డివిజన్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇప్పటి వరకు గత సంవత్సరం, ప్రస్తుత సంవత్సరానికి నమోదైన ప్రసవాల సంఖ్య ఎంత?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: ఆర్మూర్ డివిజన్‌లో గతేడాది ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ, సిజేరియన్ ప్రసవాలు 995 నమోదు కాగా, ఈ ఏడాది జనవరిలో 201, ఫిబ్రవరిలో 205, మార్చ్ 270, ఏప్రిల్‌లో 283, మేలో 333, జూన్ 296, జూలై వరకు 291 సాధారణ, సిజేరియన్ ప్రసవాలు నిర్వహించాం.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్లు ఇప్పటి వరకు ఎన్ని పంపిణీ చేశారు?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు చేయూతనందించేందుకు ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ల పథకం అమలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఆర్మూర్ డివిజన్‌లో 633 కేసీఆర్ కిట్లను పంపిణీ చేశాం. గ్రామాల్లో ఐకేపీ ఐసీడీఎస్, ఆరోగ్య సిబ్బంది సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసు పత్రుల్లో కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి.

-బాల్కొండ

మీ కోసం

మన చేతుల్లోనే ఆరోగ్యం

- పాఠశాలల్లో 'చేతులు-పరిశుభ్రత' అమలు అంతంత మాత్రమే
- పట్టించుకోని విద్య, వైద్యాధికారులు
- అనారోగ్యం పాలవుతున్న చిన్నారులు
- విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారిస్తేనే మేలు





భీమ్‌గల్ రూరల్: ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన 'చేతులు-పరిశుభ్రత' కార్యక్రమం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో అంతంత మాత్రంగానే ఉంది. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడంపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో విద్య, వైద్య ఆరోగ్యాశాఖల అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలలో సబ్బులు ఏర్పాటు చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాలు అమలు కావడం లేదు. దీంతో విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారు. చేతులు పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేయాలని కేంద్రం సర్వశిక్ష అభియాన్ కింద చేతులు పరిశుభ్రత కార్యక్రమాన్ని తీసుకవచ్చింది. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ముందు విద్యార్థులు చేతులను కడుక్కొనేలా చూడాలి. ఇందుకు పాఠశాల గ్రాంట్ నుంచి విడుదల చేస్తున్న నిధులతో సబ్బులు అందుబాటులో ఉంచాలని ఆదేశాలిచ్చింది. మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించే ఉపాధ్యాయులు విద్యార్థుల చేతులను కడుక్కునేలా చూడాల్సి ఉంది.

పరిశుభ్రతే లక్ష్యం..

పాఠశాలకు వచ్చినప్పటి నుంచి మధ్యాహ్న భోజన సమయం వరకు విద్యార్థులు వివిధ రకాల వస్తువులను పట్టుకోవడం, మట్టిలో ఆడుకోవడం, తుమ్మడం, దగ్గడం, చేస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లో చేతులు సబ్బుతో కడుక్కొని భోజనం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. కాని అమలుకూ మాత్రమే పరిమితమైంది.

పొంచిఉన్న ప్రమాదం..

ఎక్కువ శాతం మంది పిల్లలు కేవలం శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, నీళ్ల విరేచనాలు వల్ల అనారోగ్యం బారిన పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. చేతులను శుభ్రంగా ఉంచుకోక పోవడమే ఇందుకు ప్రధాన కారణమని అంటున్నారు. కామెర్లు, డయేరియా వ్యాధులు వస్తాయని వైద్యులు వెల్లడించారు. 'చేతులు-పరిశుభ్రత' కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి..



మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చేతులు పరిశుభ్రత కార్యక్రమం అంతగా అమలు కావడం లేదు. ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 'చేతులు-పరిశుభ్రత' కార్యక్ర మాన్ని అన్ని పాఠశాలలో అమలయ్యేలా అవగాహన కల్పించాలి.

-డి. స్వామి, ఎంఈవో , భీంగల్

ఆధ్యాత్మికం

దీపారాధనతోనే ఏకాగ్రత



నర్సింహాచార్యులు, వేదపండితులు

నిజామాబాద్ కల్చరల్: దైవరాధనలో భగవంతుని ముందు కూర్చున్నప్పుడు ఏకాగ్రత ఎంతో అవసరం. ఆ ఏకాగ్రత ద్యాస దీపారాధనతోనే కలుగుతోంది. భక్తులు ఎంత సాధన చేసిన చెంచలమైన ఈ మనస్సు అటూ ఇటూ పరుగులు పెడుతోంది. దృష్టిని పర మాత్మవైపు కేంద్రీకరించనివ్వదు. దాన్ని కట్టడి చేయడానికి మనస్సును దేవునియందు లగ్నం కావడానికి పరమాత్మపైన ధ్యానం ఉండేలా చేసేది ధ్యాన దీపం. దీనినే నిశ్చలదీపంతో పిలుస్తారు. ముఖ్యంగా ఇంటిలోని పూజ మందిరంలో గాలి ప్రసరించకుండా ఉండే ప్ర దేశం చూసుకొని దీపారాధన చేయాలి. అటువంటి వాతావరణంలో దీపం నిశ్చలంగా ఉంటుంది. ఆ నిశ్చల దీప సమక్షంలో కూర్చున్నప్పుడు మన మనస్సు లగ్నమై ఏకాగ్రత కలిగిస్తుంది.

లీడర్ వాయిస్

పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి..



● జాన్‌సుభాకర్, టీఎన్జీవోస్ అధ్యక్షుడు, పోచంపాడ్

బాల్కొండ: ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెంచిన ఫిట్‌మెంట్ అమలుకు వెంటనే పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలి. జూలైలో ఏర్పాటు చేయాల్సి ఉండగా నేటికీ కమిటీని నియమించలేదు. అదే విధంగా 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్న డీఎను విడుదల చేయాలి. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఉద్యోగులకు కారుణ్య నియామకాలను నెల రోజుల్లో అందించాలి. కారుణ్య నియామకాల్లో సంవత్సరాల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రిటైర్డ్ ఉద్యోగులకు నెల రోజుల్లో అన్ని బెనిఫిట్లు అందేలా చర్యలు తీసుకోవాలి.

జిల్లా ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి

- తల్లిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించిన ప్రభుత్వ వైద్యులు
- ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన



మృతి చెందిన శిశువు

పెద్దబజార్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రాత్రి పురిటి నొప్పులతో వచ్చిన సనాబేగంకు శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు వైద్యులు సిజేరియన్ చేయడంతో మగ శిశువును జన్మించాడు. అయితే ఆ శిశువు 10 నిమిషాలకే మృతిచెందాడు. ఆ విషయాన్ని గోప్యంగా ఉంచిన వైద్యులు తల్లి పరిస్థితి విషమంగా ఉందని వెంటనే ఆమెను ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో బంధువులు ఆమెను నగరంలోని హోప్ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో శిశువు మృతి చెందినట్లు తెలుసుకున్న బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలిసిన రూరల్ ఎమ్మెల్యే గోవర్దన్ వచ్చి వైద్యులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ రాములును మందలించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన ఆసుపత్రిలో వైద్యం అందుబాటులో లేకపోవడం సరికాన్నారు. దీనిపై సూపరింటెండెంట్ డాక్టర్ రాములు మాట్లాడుతూ సనాకు గుండె సమస్య వచ్చిందని, ఆసుపత్రిలో కార్డియాలజిస్టు లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రికి తరలించామని వివరించారు. ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యుల కొరత తీవ్రంగా ఉందని ఎమ్మెల్యేకు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే బాధితురాలి బంధువులను సముదాయించడంతో వారు శాంతించారు.

కేసీఆర్ పర్యటనతో ఒరిగింది శూన్యం

- పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్



మాట్లాడుతున్న గంగాధర్

నిజామాబాద్ అర్బన్: ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు ఎలాంటి వరాలు ప్రకటించలేదని ఆయన పర్యటన వల్ల జిల్లాకు ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. శుక్రవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 60ఏళ్లుగా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏమి లేదంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. గత కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప మూడేళ్ల టీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. పోచంపాడ్ ప్రాజెక్టు కట్టింది కాంగ్రెసేనని, రివర్స్ పంపింగ్ చేసే వరద కాలువతో పాటు మేడిగడ్డ, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌కు గోదావరి జలాలు కాంగ్రెస్ ప్రాజెక్టు కాదా అని నిలదీశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భగీరథుడిలా అన్ని ప్రాజెక్టులు తనే కట్టాననడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవపట్టించే విధంగా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి పాల్గొన్న సభలో నిరసనలే కేసీఆర్ పాలనను నిదర్శనమన్నారు. మల్లన్నసాగర్, కాళేశ్వరం ప్రాజెక్టులతో భూములు కోల్పోత్ను రైతులే కేసులు వేశారని, కాంగ్రెస్ కాదని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. తమకు జరుగుతున్న అన్యాయంపై రైతులు కేసులు వేస్తే కాంగ్రెస్‌పై బురదజల్లడం ఏమిటని ప్రశ్నించారు.కాంగ్రెస్, కోదండరాంలను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ తన మూడేళ్ల పాలనలో మాటలు చెప్పి బ్రతుకుతున్నారు తప్ప చేసిందేమి లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు సుభాష్ జాదవ్, దీపక్ పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలు నరుకుతూ.. విద్యుదాఘాతానికి గురై ధర్మారంలో వృద్ధుడి మృతి

నవీపేట: మండలంలోని అనంతగిరి పంచాయతీ పరిధిలోని ధర్మారంలో శుక్రవారం కొవిరే శంకర్ (60) అనే వ్యక్తి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఎస్సై రవీందర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్ తన పొరుగున ఉండే గృహిణి లక్ష్మి ఇంటి పరిసరాలల్లోని చెట్ల కొమ్మలను నరికే పనిని ఒప్పుకున్నాడు. కొమ్మలు కొట్టే క్రమంలో శంకర్ చేతిలో ఉన్న కొడవలి కొమ్మలతో పాటు విద్యుత్ తీగలను తాకింది. దీంతో శంకర్ విద్యుదాఘాతానికి గురైన చెట్టు పైనే మృతి చెందాడు. శంకర్‌కు భార్య సాయమ్మ, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్‌నాయక్ శుక్రవారం విలేకరులకు వివరించారు.

OFFICE OF THE JOINT COLLECTOR AND CHAIRMAN DPC DRDA, NIZAMABAD

Short Tender Notice No. DLRC/IEC/143/2017, Dt: 11-08-2017

Sealed Tenders are invited for painting information walls of 10 feets width and 8 feets height on both the sides for first coating in blue colour and writing in white painting in all the 393 Gram Panchayaths of the district. The letters should be between 1.5 Inches to 3 Inches. Experienced/empanelled painters shall quote the rate for square feet. Cost of the tender schedule is Rs. 1000/- in shape of DD which is not refundable. The EMD shall be 2.5% of the estimated cost in the shape of DD in favour of DRDO, DRDA, Nizamabad. The last date for submission of tender is on 17-08-2017 upto 3.00 pm and the tenders will be opened on 17-08-2017 at 4.00 pm in the presence of bidders. The cost quoted shall be inclusive IT and GST, transport charges. The bidder should submit IT clearance certificate along with tender.

S/d- JOINT COLLECTOR AND CHAIRMAN, DPC NIZAMABAD

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●

	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.00	90.31	9.287	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.10	17.5	1.310	0	0

బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,300
వెండి	10 గ్రాములకు	రూ. 410

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : నక్షత్రం - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - జయ జానకి నాయక - 10.40, 04.30, 7.20.
నేనే రాజు నేనే మంత్రి -1.30, 10.30.
స్క్రీన్ 2 - నేనే రాజు నేనే మంత్రి - 10.40, 07.25
జయ జానకి నాయక - 01.35.
ఫిదా - 04.30, 10.25.
స్క్రీన్ 3 - లై - 10.45, 1.25, 4.20, 7.20, 10.20.

- నిజామాబాద్ అర్బన్

విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి : సర్పంచ్ సాయిరెడ్డి

మోపాల్: విద్యార్థులు కష్టపడి చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ముదక్‌పల్లి సర్పంచ్ సాయిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకున్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చగలుగుతామన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ రమేష్, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సాయిలు, టీఆర్‌ఎస్ నాయకులు బోడ మహేందర్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

కస్తూర్బా పాఠశాలలో 173 మంది విద్యార్థులు



సుమలత, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి, ధర్పల్లి

ఆంధ్రజ్యోతి: కస్తూర్బా పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?
ప్రత్యేక అధికారి: కస్తూర్బా పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 173 మంది విద్యార్థులు ఉన్నారు.
ఆంధ్రజ్యోతి: పాఠశాలలో విద్యార్థులకు మినరల్ వాటర్ సౌకర్యం అందిస్తున్నారా?
ప్రత్యేక అధికారి: ప్రస్తుతం పాఠశాలలో గల వాటర్‌ప్లాంట్ చెడిపోయింది. మినరల్ వాటర్‌ను బయట నుంచి తీసుకువచ్చి విద్యార్థులకు సరఫరా చేస్తున్నాం.
ఆంధ్రజ్యోతి: 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏమైనా నిర్వహిస్తున్నారా?
ప్రత్యేక అధికారి: 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తరగతులను నిర్వహిస్తున్నాం. వంద శాతం రిజల్ట్ కోసం ప్రయత్నిస్తున్నాం.
ఆంధ్రజ్యోతి: పాఠశాలలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా?
ప్రత్యేక అధికారి: పాఠశాలలో ప్రస్తుతానికి సిబ్బంది కొరత లేదు.
ఆంధ్రజ్యోతి: మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా?
ప్రత్యేక అధికారి: ప్రభుత్వం నుంచి వచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నాం. సోమవారం నుంచి శుక్రవారం వరకు మధ్యాహ్న భోజనంలో గుడ్డును అందిస్తున్నాం.
ఆంధ్రజ్యోతి: పాఠశాలలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారా?
ప్రత్యేక అధికారి: పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటాం. ప్రతీరోజు వాటి సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.
- ధర్పల్లి

నేడు తొర్లికొండకు దేవానందస్వామి రాక

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లి కొండ గ్రామంలోని శీలతీర్థ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం చిన్న జీయర్ స్వామి శిష్యుడు దేవానందస్వామి వస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్‌గౌడ్, కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయంలో జరిగే ఉత్సవాల్లో దేవానంద స్వామి పాల్గొని పూజలు చేస్తారన్నారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ముందుకు సాగని మోడల్ పాఠశాల వసతి గృహ భవనం



అర్ధాంతరంగా నిలిచిన వసతిగృహ భవనం ఇదే..

ధర్పల్లి: మండల కేంద్రంలో మోడల్ పాఠశాలలో వసతిగృహం అసంపూర్తిగా పడి ఉంది. వసతిగృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేసింది. ఏళ్లు గడుస్తున్నప్పటికీ పనులు అసంపూర్తిగా కొనసాగడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంతో పాటు ఎస్సెస్సీ విద్యార్థినుల కోసం వసతిగృహాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే భవన నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతీ విద్యాసంవత్సరం ఆరంభంలో వసతి గృహం అందుబాటులోకి వస్తుందని తల్లిదండ్రులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నప్పటికీ అసంపూర్తి పనులతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇతర మండలాల్లోగల ఆదర్శ పాఠశాలలో వసతిగృహాలను ప్రారంభించారని ఇక్కడ మాత్రం పనులు అర్ధాంతరంగా నిలిచి పోయాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులను వెంటనే ప్రారంభించి వసతి గృహాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలి

ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ



మాట్లాడుతున్న వనమాల కృష్ణ

జక్రాన్‌పల్లి: బీడీ కార్మికుల ఉపాధిని దెబ్బతీసే జీఎస్‌టీని బీడీ పరిశ్రమ నుంచి మినహాయించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జక్రాన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనమాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 7 లక్షల బీడీ కార్మికులు ఉండగా దేశంలో 60లక్షల మంది బీడీకార్మికుల కుటుంబాలు ఉన్నాయని జీఎస్టీ వల్ల వారి కుటుంబాలు రోడ్డునపడే ప్రమాదం ఉందన్నారు. ఈ జీఎస్‌టీ నుంచి బీడీపరిశ్రమను మినహాయించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జీఎస్‌టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. బీడీ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను మోదీ సర్కార్ అవలంభిస్తుందని ఆయన ఆరోపించారు. కార్మికుల చట్టాల సవరణ పేరుతో వారి హక్కులను కేంద్రం ప్రభుత్వం దెబ్బ తీస్తుందన్నారు. జీఎస్‌టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించి బీడీ కార్మికులకు కేంద్రం ఉపాధి కల్పించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్, జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్, కార్యదర్శి వెంకటి, రాష్ట్ర జిల్లా నాయకులు ఎం.ముత్తెన్న, బి.సూర్యశివాజీ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి దాసు, సత్తెక్క, మల్లేష్, కిషన్, సుంకరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'వ్యవసాయ పొలాల గట్ల వద్ద టేకు స్టంపులను నాటాలి'

డిచ్‌పల్లి: రైతులు వ్యవసాయ పొలాల గట్ల వద్ద టేకుస్టంపులను ఏర్పాటు చేసుకొని అధిక లబ్ధి పొందాలని ఇందల్వాయి వ్యవసాయ అధికారి సంధ్య కోరారు. శుక్రవారం ఇందల్వాయిలో రైతులకు టేకు స్టంపులను ఆమె పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా టేకుస్టంపులను ఏర్పాటు చేసుకొని రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. వ్యవసాయ పొలాల గట్ల మధ్యలో టేకు స్టంపులను నాటుకోవడం వల్ల స్థలం వృథా కాకుండా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాల అమలులో టీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలం'

జక్రాన్‌పల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఆచరణలో అమలుకాని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు ప్రవేశపెట్టి వీటిని అమలుచేయకుండా పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జక్రాన్‌పల్లి మండల అధ్యక్షుడు సూర్య సురేష్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి, ఇతర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఈ పథకాలు అమలు కాకపోవడంతో పేదప్రజలకు అందడం లేదన్నారు. అర్హులైన రైతులకు డ్రిప్‌పైపులు అందడంలేదన్నారు. గురువారం మెండోరా మండలం పోచంపాడ్‌లో పునర్జీవన పథకం కార్యక్రమానికి సీఎం శంకుస్థాపన చేయగా సీఎం బహిరంగ సభకు ప్రైవేటు పాఠశాలలను బంద్ పాటించి పాఠశాలల బస్సులను సభకు తరలించడం ఎంతవరకు సమంజసమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం మాటలే తప్ప చేతల్లో పనులు చేయడంలేదని అన్నారు. ప్రవేశపెట్టిన పథకాలు అమలు కావడం లేదని, పేదప్రజలకు మోచేతికి బెల్లం పెట్టి వైకుంఠం చూపుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలోనే పేద ప్రజలకు ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన వారం దరికీ అందాయన్నారు.

'పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఓఎంఆర్ షీట్‌ల గల్లంతుపై వాస్తవాలు వెలికితీయాలి'



ఫిర్యాదు చేస్తున్న పీడీఎస్‌యూ విద్యార్థి నాయకులు

డిచ్‌పల్లి: తెలంగాణ యూనివర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశపరీక్ష ఓఎంఆర్ షీట్ల గల్లంతుకు సంబంధించి 14 ఓఎంఆర్‌షీట్లు గల్లంతయ్యాయని ఈ విషయంలో వాస్తవాలను నిగ్గుతేల్చాలని త్రిసభ్య కమిటీ చైర్మన్ యాదగిరికి పీడీఎస్‌యూ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సరిత, టీయూ అధ్యక్షుడు అన్వేష్, రాష్ట్ర నాయకులు సౌం దర్య, టీయూ ఉపాధ్యక్షులు సాయినాథ్, గణేష్, విజయ్‌లు విలేకరు లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2013-14 సంవత్సరానికి సంబంధించిన పీహెచ్‌డీ ప్రవేశపరీక్ష ఓఎంఆర్ షీట్ల గల్లంతు జరగడం వల్ల నిజాయితీగా పరీక్షలు రాసిన విద్యార్థులు నష్టపోయారని దీనివెనుక కొంతమంది అధ్యాపకులు, అధికారులకు సంబంధించిన వ్యక్తులు సీటు ఇవ్వాలనే కుట్రతోనే యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీయడానికి ఈ మాతకానికి పాల్పడినట్లు వారు తెలిపారు. త్రిసభ్య కమిటీ సభ్యులు పై అధికారుల ఒత్తిళ్లకు లొంగకుండా ఓఎంఆర్ షీట్ల గల్లంతుకు పాల్పడిన వారిని తప్పక చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు పరిష్కారం కాదని దీని ద్వారా నిజాయితీగా పరీక్ష రాసి సీటు వస్తుందని భావించిన వారు ఇబ్బందులకు లోనవుతారన్నారు. వెంటనే వాస్తవాలను వెలికితీయాలని వారు డిమాండ్ చేశారు.



బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

బాధితుడిని ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే

ధర్పల్లి: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన నూత్‌పల్లి మోహన్‌ను శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ పరామర్శించారు. మోహన్ కొరట్‌పల్లికి చెందిన రంజిత్‌తో గొడవపడటంతో మోహన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే బాధితుడిని పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించారు. ఎమ్మెల్యే వెంట మాజీ మైలారం సర్పంచ్ శంకర్ ఉన్నారు.

కొటాల్‌పల్లిలో రెవెన్యూ గ్రామసభ

ధర్పల్లి: మండలంలోని కొటాల్‌పల్లిలో శుక్రవారం తహసీల్దార్ రమేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామసభలో గ్రామస్తులు హాజరై రెవెన్యూకు సంబంధించి సమస్యలను వివరించారు. గ్రామంలో ప్రతీ రెవెన్యూ సమస్యను పరిష్కరించి రెవెన్యూ రికార్డుల ప్రకారం భూముల వివరాలను నమోదు చేసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాలలో వీఆర్‌వో ఆధ్వర్యంలో ప్రతీ ఇంటికి వెళ్లి భూ వివరాలను తెలుసుకుంటున్నామన్నారు. పట్టాదారులు రెవెన్యూ సిబ్బందికి ఖచ్చితమైన సమాచారం ఇచ్చి రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సారంగపూర్ పాఠశాలలో ఎంఈవో తనిఖీలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగపూర్ ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం ప్రాథమిక పాఠశాలలో ప్రార్థన సమయం నుంచి రెండు గంటల పాటు పాఠశాలలో గడిపారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తున్నారా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. ఇటీవల కాలంలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో తలెత్తిన సమస్యలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు సరుకులను రహస్యంగా తరలించడం, బియ్యాన్ని బయటకు తీసుకువెళ్లిన ఘటనపై విద్యార్థులను, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలుంటాయని సూచించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన పదార్థాలు బయటకు తీసుకెళ్లవద్దని మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి నిర్వాహకులను సూచించారు.

సాయిబాబా ఆలయంలో డీఎస్ పూజలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని సాయిబాబా ఆలయంలో రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ పూజలు నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం డీఎస్ సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీకాంత్ శర్మ, మోహన్ శాలువా కప్పి సత్కరించారు.

హలో..హలో.. ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీవైఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

చెత్త డంపింగ్ యార్డ్ ఎక్కడ ?

జర దేఖో!!



నందిపేట బీసీ కాలనీలో పేరుకుపోయిన చెత్త



అంబేద్కర్ చౌరస్తాలో అపరిశుభ్రత ఇలా..

- మండల కేంద్రంలో అపరిశుభ్రత
- పేరుకుపోయిన చెత్త, మురుగు
- కంపుకొడుతున్న కాలనీ
- డంపింగ్ యార్డ్ ఏర్పాటు కరువు

నంది పేట: మండల కేంద్రాన్ని చెత్త సమస్య పట్టి పీడిస్తోంది. నందిపేటలో డంపింగ్ యార్డు ఏర్పాటుకు అనువైన స్థలం దొరకడం లేదు. దీంతో స్థలం కోసం గత మూడేళ్లుగా అధికారులు, ప్రజా ప్రతినిధులు బొంకరం చుట్టూ తిరిగినట్లుగా తిరుగుతున్నారు. అనువైన స్థలం చూసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలన్నా కళ కలగానే మిగిలిపోయింది. దీంతో గ్రామంలోని ప్రధాన కాలనీలు కంపుకొడుతున్నారు. దీనికి తోడుగా పారిశుధ్య సిబ్బంది చెత్తను ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడే పారేయడంతో పందులు, ఇతర జంతువులు స్వైర్యవిహారం చేస్తున్నారు. మరింత దుర్వాసనతో గ్రామస్థులు ఇబ్బందిపడు తున్నారు. రోగాల భారిన పడకముందే చెత్తను ఊరి చివరకు తరలించాలని, లేని పక్షంలో ఆందోళనకు దిగుతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. పాత నటరాజ్ థియేటర్, నంది విగ్రహం ఆనుకోని బీసీ కాలనీ ఉంది. కాంప్లెక్స్ వెనుకాల వ్యాపారస్తులు చెత్తను పారేయడంతో కాలనీ వాసులు చాలా ఇబ్బందులు ఎదెర్కోవాల్సి వస్తోంది. అలాగే నందిపేట కొత్త బస్టాండ్ వెనుకాల ఉన్న ఖాళీ స్థలంలో వ్యాపారస్తులు, పారిశుధ్య సిబ్బంది చెత్తను వేయడంతో నందికేశ్వర ఆలయానికి వచ్చే భక్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. అంతే కాకుండా బస్‌డిపో స్థలం ముందుర ఉన్న ఖాళీ స్థలంలో చికెన్, మటన్, ఫిష్ సెంటర్ల నిర్వాహకులు వ్యర్థ పదార్థాలను వేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఆటుగా ప్రయాణించే రైతులు తదితరులు వాసన భరించలేక వాంతులు చేసుకుంటున్నారు. ఇటీవల కొందరు రైతులు దవాఖాన పాలైనట్లు సమాచారం. ముందుగా డంపింగ్ యార్డు నిర్మాణంకు పడిగెల చెరువులో శంకుస్థాపన చేశారు. మరోమారు అదే చెరువు ప్రాంతంలో పనులు చేపట్టారు. అది నా స్థలమని, రిజిస్టేషన్ డాక్యూమెంట్ తీసుకొని సదరు వ్యక్తి రావడంతో నిలిపేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు డంపింగ్ యార్డ్ ఊసేలేదు. దీంతో గ్రామం మధ్యనే చెత్త పేరుకుపోతోంది. పారిశుధ్య సిబ్బంది యంత్రాల ద్వారా తరలించినప్పటికి ఇంకా తగ్గడం లేదు. వర్షాలకు అదే చెత్త డ్రైనేజీలకు మళ్లీ మురుగు నీరు పోకుండా అడ్డుగోడలు పెడుతోంది. దీంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. మండల స్థాయి అధికారులు వెంటనే స్పందించి మండల కేంద్రంలో డంపింగ్ యార్డ్‌కు స్థలం కేటాయించాలని, చెత్త సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రభుత్వ స్థలంలో డంపింగ్ యార్డు నిర్మించాలి..



మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో డంపింగ్ యార్డ్ నిర్మించాలి. అందుకు రెవెన్యూ అధికారులు స్థలం గుర్తించాలి. లేకుంటే చెత్త సమస్య మరింత ఉదృతమౌతోంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించాలి. వర్షాకాలం కనుక ప్రజలు రోగాల బారిన పడకుండ చూడాలి.

- అరిగెల ముత్యం, నందిపేట

ఇంటర్వ్యూ

బహిరంగ మలవిసర్జన రూపుమాపడమే ప్రధాన లక్ష్యం



యం.శ్రీనివాస్‌గౌడ్
స్వచ్ఛభారత్ కన్సల్టెంట్, నందిపేట

ఆంధ్రజ్యోతి:స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యమేమిటీ?

కన్సల్టెంట్: పరిశుభ్రత, పారిశుధ్యం, బహిరంగా మలవిసర్జన రూపుమాపి ప్రజల జీవన్ స్థాయిని పెంచడం

ఆంధ్రజ్యోతి:గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని అమలు పరిచే విధానాలు ఏమిటీ?

కన్సల్టెంట్:అవగాహన సదస్సులు, ఆరోగ్య విద్య ద్వారా ప్రజలను, గ్రామ పంచాయతీలను ప్రోత్సాహించడం.

ఆంధ్రజ్యోతి: ముందస్తుగా ఎటువంటి కార్యక్రమాలు చేపడతారు?

కన్సల్టెంట్:తగిన ధరల్లో మరుగు దొడ్లు నిర్మించి, ఆధునిక పద్దతుల ద్వారా సురక్షిత పారిశుధ్యం అమలు చేస్తాం.

ఆంధ్రజ్యోతి:ఈ మిషన్‌లో ఎటువంటి పంచాయతీలకు ప్రాధాన్యత ఇస్తారు?

కన్సల్టెంట్:శాస్త్రీయ పద్దతులతో చెత్త, మురికినీటి నిర్వహణ, పరిశుభ్రత పాటించే పంచాయతీలకు ప్రాధాన్యం.

ఆంధ్రజ్యోతి: ఇంకా ఎం చేస్తారు?

కన్సల్టెంట్: సంఘాల ద్వారా నడుపబడే పారిశుధ్య పద్ధతిని ప్రోత్సహిస్తాం.

ఆంధ్రజ్యోతి: స్వచ్ఛ భారత్ సాధన ఎప్పటి వరకు పూర్తవుతుంది?

కన్సల్టెంట్: 2 అక్టోబర్ 2019 వరకు పూర్తి.

-నంది పేట

లెన్స్ స్టోరీ

తొండాకూర్‌లో ప్రమాదకరంగా మారిన గేట్‌వాల్వ్



మండలంలోని తొండాకూర్ గ్రామంలో ఉన్న జలాల్‌పూర్ ఫ్లోరైడ్ ఎత్తిపోతల పథకం గేట్‌వాల్ ప్రమాదకరంగా మారింది. పథకం నుంచి నీరు విడుదల కాకపోవడంతో చెత్తకుండిలా తయారైంది. రోడ్డు ప్రక్కనే ఉండడంతో వాహన దారులకు ఇబ్బందిగా మారింది. ఒక ప్రక్కన పగిలిపోడంతో పూర్తి స్థాయిలో గేట్‌వాల్ మూసుకుపోవడంలేదు. రంధ్రం ఏర్పడుతోంది. వాటి స్థానంలో కొత్తది బిగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- నంది పేట

స్పింటెక్స్ ట్యాంక్ బహూకరణ

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయానికి లయన్స్ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజు 500 లీటర్ల గల స్పింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను విరాళంగా అందజేశారు. శుక్రవారం తన పుట్టిన రోజు సందర్భంగా సుమారు నాలుగు వెయ్యిల రూపాలయ విలువ చేసే వాటర్ ట్యాంక్‌ను ఆలయ కార్య నిర్వాహణాధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం అధ్యక్షుడు గడ్డం గంగారెడ్డి, కోశాధికారి నీరజ్, ఆలయ కమిటీ చైర్మన్ సుంకరి రంగన్న, సడాక్ వినోద్, రాములు, లయన్స్ జిల్లా కో-ఆర్డినేటర్ రఫియొద్దిన్ గోహర్, గుజరాతి నివేదన్, బిజ్జు సంతోష్, వైద్య ప్రకాశ్, చేపూర్ గణేష్, బారడ్‌బాలాజీ, తిరుపతి, గణేష్ పాల్గొన్నారు.



వాటర్‌ట్యాంక్‌ను అందజేస్తున్న లయన్స్ ప్రధానకార్యదర్శి ఆకుల రాజు

రూబెల్లా టీకాలపై అవగాహన ర్యాలీ



పెర్కిట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



కృష్ణవేణి స్కూల్‌లో రూబెల్లాపై అవగాహన కల్పిస్తున్న ఎంపీటీసీ

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం రూబెల్లా టీకాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు టీకాపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి పిల్లలకురూబెల్లా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ రవికుమార్, ఉపాధ్యాయులు గంగాధర్, గోపి, నీలిమ, అవంతి, విజయశ్రీ, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ అవగాహన పై ముద్రించిన పోస్టర్లను సర్పంచ్ రవిగౌడ్ ఆవిష్కరించారు. ఈ నెల 17వ తేదీనుంచి వేయనున్నా వ్యాక్సిన్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఆర్మూర్ మండలం చేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ పై దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఎంఆర్ వ్యాక్సిన్‌ను నెల రోజుల పాటు వేయనున్నామని 9 నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల పిల్లల వరకు ఈ టీకాలను తప్పక వేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు నారాయణ, శంకర్, ఎన్‌ఎం సుల్తాన బేగాం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నంది పేటలో..

నంది పేట: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్‌లో మండల ప్రాథమి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ అహ్మద్ ఖాన్, మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై వివరించారు. మీజిల్స్, రూబెల్ల టీకాల గురించి తెలిపారు. టీకాలు వేసుకునే పద్దతుల గురించి వివరించారు. నట్టల నివారణ మాత్రలను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుభాష్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హరీష్‌కుమార్, ఇన్‌చార్జి మహేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

'విద్యార్థి నాయకులపై దాడిచేసిన టీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేయాలి'

ఆర్మూర్ అర్బన్ : అమరుల స్పూర్తి యాత్రలో భాగంగా కామారెడ్డిలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో విద్యార్థి నాయకులపై దాడిచేసిన టీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయాలని ఏఐకేఎంఎస్ నాయకులు బి. దేవరాం, న్యూడెమోక్రసి కార్యదర్శి ఎం. ముత్తెన్న, వి. రాజన్న, ఎం. సుమన్; ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులపై దాడిచేసిన టీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయకుండా పోలీసులు ప్రొఫెసర్ కోదండరాం,ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్‌ను అరెస్టు చేసి హైదరాబాద్ తరలించడాన్ని వారు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

నూతన పాస్టర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలోని సీయోన్ చర్చిలో శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పి. సునీల్, ఉపాధ్యక్షుడు జయ్‌రాజ్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ సత్యానందం, కోశాధికారి ఇమ్మానుయేల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు ప్రకాశ్, మధు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాస్టర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

గోవింద్‌పేట్‌లో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో శుక్రవారం గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో పాల్గొంటున్న పోలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం , క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, వ్యవసాయ కళాశాల విద్యార్థులు మధుకర్, సందీప్, నాగరాజు, భీమ్‌రావ్, అల్మాస్ సాయికృష్ణ, పాల్గొన్నారు.

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పది హేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

WORLD elephant DAY
August 12th

రక్షించుకుందాం !

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

ఆ రంగులేద్దాం




ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

చెప్పగలరా? : [illegible] జంతర్‌మంతర్ : 1. [illegible]
జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు

● గ్రామాల్లో తిరుగుతూ అధికారుల సర్వే ● జిల్లాలో ఇప్పటి వరకు 55,800 రికార్డుల పూర్తి

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

రెవెన్యూ విభాగంలో ప్రక్షాళన మొదలైంది. రికార్డుల్లో ఎక్కడా అవకతవకలు చోటు చేసుకోకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. భూముల లెక్కలు ఇక పక్కాగా తేలిపోనున్నాయి. ఇందులో భాగంగానే రెవెన్యూ అధికారులు జిల్లావ్యాప్తంగా గ్రామగ్రామాన.. ప్రతీ ఇల్లు తిరుగుతూ సర్వే చేస్తున్నారు. భూముల వివరాలను సేకరిస్తున్నారు. పహానీ, పట్టా, వన్‌బీ వంటి అన్ని వివరాలను పొందుపరుస్తున్నారు. రైతులతో సంతకాలు తీసుకుంటున్నారు. వాస్తవ లెక్కలను కంప్యూటరైజ్ చేస్తున్నారు. కోర్టు కేసులు, ప్రభుత్వభూములు మినహా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటికి వచ్చి సెటిల్ చేస్తున్నారు. గతంలో చనిపోయిన వారిని వారి వారసుల పేరున చేస్తున్నారు. విరాసతోపాటు అన్ని వివరాలను పక్కాగా సేకరిస్తున్నారు. జిల్లాలో మొదటి విడతగా 220 గ్రామాలలో ఈ వివరాలను సేకరిస్తున్నారు. అన్ని మండల పరిధిలోని గ్రామాలలో వ్యవసాయ భూముల వివరాలను సేకరిస్తున్నారు. రెవెన్యూ రికార్డుల వెరిఫికేషన్ పేరున చేపట్టిన ఈ పైలెట్ ప్రాజెక్టును అక్టోబర్‌లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గ్రామంలో ఆర్‌ఐలు, వీఆర్‌వోలు కలిసి ఈ సర్వే చేస్తున్నారు. సర్వేలో భాగంగా రెవెన్యూ అధికారులే ప్రతి ఇంటికి వస్తున్నారు. వారి భూముల వివరాలను పరిశీలిస్తున్నారు. రైతుల వద్ద ఉన్న పట్టాదారు పాస్ బుక్, టైటిల్ డీడ్, పహానీ, వన్‌బీ వివరాలను పోల్చి చూస్తున్నారు. ఒకవేళ నాలిగింటిలో వివరాలు తప్పు ఉంటే రైతు వద్దనే అసలు వివరాలు తెలుసుకుంటున్నారు. ఆ వివరాలను సరిచూస్తున్నారు. వారి పేరున సరిచేస్తున్నారు. రైతు పేరున వెబ్‌ల్యాండ్‌లో అసలు భూముల వివరాలు నమోదు చేస్తున్నారు. ఒకవేళ భూముల వివరాలతో తేడా ఉంటే సరిచేస్తున్నారు. కుటుంబ పెద్ద చనిపోయి వారి వారసులు ఉంటే వారికి విరాసత చేస్తున్నారు. వారి పేరున డాక్యుమెంట్ చేస్తున్నారు. భూముల వివరాలను పొందుపరుస్తున్నారు. చనిపోయిన రైతుల భూముల ఖాతాలను తీసివేస్తున్నారు. పట్టాదారు పాస్‌బుక్, టైటిల్‌డీడ్, పహానీ ఉండి వన్‌బీలో నమోదు చేయకుంటే వెంటనే చేస్తున్నారు. ఈ భూముల వివరాలను ఎప్పటికప్పుడు సరిచేస్తున్నారు. కొంతమంది రైతులు తమ భూములు కొంతమంది అమ్ముకున్నా.. అవి పేరుమీదనే ఉన్నాయి. వాటిని కూడా ఈ సర్వే లో సరిచేస్తున్నారు. వీటితో పాటు ప్రభుత్వ భూములు పేదలకు ఇచ్చినవి వారి పేరుమీద ఉంటే నమోదు చేస్తున్నారు. లేనిచోట వాటిని నిలిపివేస్తున్నారు. వీటితో పాటు కోర్టు కేసులు ఉన్న భూములను మాత్రం వదిలివేస్తున్నారు. జిల్లాలోని భూములు రైతుల పేరున సక్రమంగా ఉండేందుకు ఈ సర్వే చేస్తున్నారు. కొంతమంది పేరున భూములు లేకున్నా టైటిల్‌డీడ్‌లు, పట్టాలు ఉన్నాయి. వాటిని తీసివేస్తున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వారింటి వద్దకే వెళ్లి ఈ ప్రక్రియ చేపట్టారు. జిల్లాలో ఇప్పటి వరకు 85 గ్రామాలలో 55,800 రికార్డులను పూర్తి చేశారు. మిగతా గ్రామాలలో అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేసేవిధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చే ఏడాది ఖరీఫ్ నుంచి రైతులకు ఎకరాకు నాలుగువేల చొప్పున ఇవ్వనుంది. ఖరీఫ్, రబీలో కలిపి మొత్తం ఎకరాకు 8వేల రూపాయలు పెట్టుబడిగా ఇవ్వనున్నారు. ఈ డబ్బులు అసలైన రైతులకే వెళ్లే విధంగా చూసేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ సర్వే చేస్తున్నారు. ఈ నిధులు దుర్వినియోగం కాకుండా రైతులకు పెట్టుబడికి ఉపయోగపడేందుకు అన్ని జిల్లాలోను ఈ సర్వే చేస్తున్నారు. మిగతా జిల్లాల కంటే ఈ జిల్లాలలో మాత్రం ఈ సర్వే వేగంగా జరుగుతుంది. ఈ సర్వేవల్ల రైతులు కూడా తమ భూసమస్యలను ఇంటి వద్దనే పరిష్కరించుకుంటున్నారు. జిల్లాలో రెవెన్యూ రికార్డులన్నీ పక్కాగా ఉండేందుకే ఈ సర్వే చేస్తున్నామని సంయుక్త కలెక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి తెలిపారు. ప్రతి గ్రామంలో వంద శాతం ఈ సర్వే చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతుల వివరాలన్నీ పక్కాగా వెబ్‌ల్యాండ్‌లో పెడుతున్నామని తెలిపారు. రైతులు రికార్డులు సరిచేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సంప్రదించాలని రెవెన్యూ అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలి

● అధికారులను ఆదేశించిన కలెక్టర్ యోగితారాణా

నిజామాబాద్ అర్బన్: జిల్లాలో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖల ద్వారా రైతుల ప్రయోజనాల కోసం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసే ప్రగతిని సాధించాలని కలెక్టర్ యోగితారాణా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఉద్యానవన, పట్టుపరిశ్రమల శాఖ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లాలో పండ్ల తోటల విస్తీర్ణ పథకం ద్వారా 41.26 హెక్టార్లు కేటాయించినందున ఆసక్తిగల రైతులను గుర్తించి ప్రభుత్వం ద్వారా అందించే సహాయాన్ని సత్వరమే అందించాలన్నారు. 16.30 హెక్టార్లలో మామిడి, 13 హెక్టార్లలో జామ, 11.98 హెక్టార్లలో దానిమ్మ సాగు లక్ష్యం నిర్దేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నీటివనరుల ఏర్పాట్లు, 50 శాతం సబ్సిడీ ఈ పథకం ద్వారా రైతులకు అందిస్తామన్నారు. 20/20, 21/21 సైజులలో కుంటలు నిర్మించి సబ్సిడీ పొందవచ్చన్నారు. రక్షిత సేద్యం పథకం కింద 1.60 హెక్టార్లు లక్ష్యం నిర్దేశించామని తక్కువ స్థలంలో ఎక్కువ లాభాలు పొందేందుకు పాలిహౌజ్, షెడ్‌నెట్‌ల సాగు బాగుంటుందన్నారు. కోత అనంతరం నష్టాన్ని అరికట్టేందుకు, నాణ్యతను పెంపొందించుటకు యాజమాన్య పథకం ద్వారా 35 శాతం నుంచి 50 శాతం సబ్సిడీ పొందవచ్చన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. శీతల గిడ్డంగుల నిర్మాణం కోసం మెట్రిక్‌టన్ను ఒక్కోక్కటికి మించకుండా సబ్సిడీ పొందవచ్చునన్నారు. సబ్సిడీతో బెడ్‌రైజెర్స్, పసుపు బాయిలింగ్ యంత్రాలను పొందవచ్చని తెలిపారు. బిందు, తుంపర్ల సేద్యం కోసం ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ రాయితీ కల్పిస్తామన్నారు. మల్బరీ మొక్కలు నాటేందుకు ఎకరాకు 5500, 7వేల సబ్సిడీ పట్టుపురుగుల పెంపకం పరికరాలు 35వేలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల రైతులు జిల్లా ఉద్యానవన అధికారులు బోధన్ 8374449356, నిజామాబాద్ 8374449352, ఆర్మూర్ 8978717856, బాల్కొండ 9640871430 నెంబర్లను సంప్రదించాలని ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. సమావేశంలో జేసీ రవీందర్‌రెడ్డి, డీఆర్‌డీవో పీడీ వెంకటేశ్వర్లు, జేడీఏ మాజిద్, నాబార్డు ఏజీఎం వాసుదేవరావు పాల్గొన్నారు.

హరితహారం టార్గెట్‌ను పూర్తి చేయాలి

నిజామాబాద్ అర్బన్: జిల్లాలో మూడవ విడత హరితహారం కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను మూడు రోజుల్లో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ యోగితా రాణా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. టేకుప్లాంటేషన్, ఈత మొక్కల ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, రోడ్‌సైడ్ ప్లాంటేషన్ త్వరగా పూర్తిచేయాలన్నారు. మూడు రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. నాటిన మొక్కల వివరాలను డీఎఫ్‌వో, పీడీడీఆర్‌డీఏ, జిల్లా పరిషత్ కార్యాలయాలకు క్రమం తప్పకుండా పంపించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్, జెడ్పీసీఈవో గోవింద్, డీపీఎం శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్ రూబెల్లాపై కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెకర్ యోగితారాణా

నిజామాబాద్ అర్బన్: లయన్స్‌క్లబ్ ఆదర్శ్ ఆధ్వర్యంలో మీజెల్స్ రూబెల్లాపై రూపొందించిన కరపత్రాలను శుక్రవారం కలెక్టర్ యోగితారాణా ఆవిష్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ ముందుండడం శుభపరిణామమన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో వెంకట్, లయన్స్‌క్లబ్ ఆదర్శ్ కోఆర్డినేటర్ రవీందర్, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ వీరేశం, రాజేశ్వర్, అధ్యక్షులు రాజారెడ్డి, కార్యదర్శి చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ టు ఆదిలాబాద్..
రైలు కూత పెట్టేనా?



-జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు చేయని రాష్ట్ర ప్రభుత్వం

ఆర్మూర్ : ఆదిలాబాద్, ఆర్మూర్ రైలుమార్గం ఏర్పాటుపై కదలిక కనిపించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో చేపట్టాలని ఆరునెలల క్రితం నిర్ణయించినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. తెలంగాణ ప్రభుత్వం జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు చేయలేదని, ఆ కంపెనీ ఏర్పాటు చేస్తే ఆర్మూర్, ఆదిలాబాద్ రైలుమార్గం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని లోక్‌సభలో రైల్వేశాఖ సహాయ మంత్రి రాజన్‌గోహెన్ వెల్లడించారు. ఆదిలాబాద్ ఎంపీ నగేష్ అడిగిన ప్రశ్నకు మంత్రి పైవిధంగా సమాధానమిచ్చారు. నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ వరకు 136 కిలో మీటర్ల రైలు మార్గానికి రూ. 700 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశామని, ఈ మార్గంలో రేట్ ఆఫ్ రిటర్న్స్ 10.77 శాతం మైనస్‌లో ఉందని తేలిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తేనే ముందుకెళ్తామని కేంద్ర మంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఈ రైలు మార్గంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొదట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టాలని నిర్ణయించినప్పటికీ, నష్టాలు వస్తే రాష్ట్రాలే భరించాలనే నిబంధనపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఫిబ్రవరిలో రైల్వేశాఖ, రైల్వే బోర్డులకు లేఖ రాసింది. ఏడు రాష్ట్రాలతో ఒప్పందాలు చేసుకున్నందున మార్పులు సాధ్యం కాదని రైల్వేబోర్డు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. అప్పటి నుంచి ఈ ప్రాజెక్టులో కదలికలేదు. దీంతో రైల్వేలైన్‌పై అనుమానాలు కమ్ముకున్నాయి. నష్టాలు భరించలేమని లేఖరాయడం, మార్పులు సాధ్యంకాదని రైల్వే బోర్డు ప్రతిలేఖ పంపిన నేపథ్యంలో ఈ ప్రాజెక్టు ముందడుగు వేయడం లేదు.

● **ఆశ.. నిరాశ..**

ఆర్మూర్, ఆదిలాబాద్ రైలుమార్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో చేపట్టాలని నిర్ణయించగానే ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రూ. 280 కోట్లు కేటాయించింది. బడ్జెట్‌లో రూ. 280 కోట్లు కేటాయించడం వల్ల తొందరలోనే పనులు ప్రారంభవుతాయనే నమ్మకం ఏర్పడింది. పెద్దపల్లి, నిజామాబాద్ రైల్వేలైను మాదిరిగా కాకుండా వీ లైనంత త్వరగా పూర్తయ్యే అవకాశముంటుందని స్థానికులు భావించారు. కానీ అంతలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో చేపట్టే పనులకు చిక్కుముడి వచ్చింది. ఈ రైల్వేలైన్ పూర్తయితే నిజామాబాద్ , నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల వారికి రైలు సౌకర్యం ఏర్పడుతుంది. ఆదిలాబాద్, హైదరాబాద్ కు నేరుగా రైలు సౌకర్యమేర్పడుతుంది. ప్రస్తుతం ఆదిలాబాద్ కు మహారాష్ట్ర మీదుగా రైల్వేలైను ఉంది. నిర్మల్ జిల్లాలో ప్రస్తుతం అతి తక్కువ రైలుమార్గం ఉంది. ఆదిలాబాద్, ఆర్మూర్ రైల్వేలైన్‌తో నిర్మల్ జిల్లాకు రైలు సౌకర్యం కలుగనుంది. కాగా ప్రజల ఆశలు వమ్ము అయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు కనిపిస్తోంది. అటు కేంద్రం షరతులు పెట్టడంతో, ఇటు రాష్ట్ర ప్రభుత్వం అందుకు నిరాకరించడంతో ప్రాజెక్టులపై అనుమానాలు అలుముకున్నాయి.

● **భారీగా పెరిగిన అంచనా వ్యయం..**

ఆర్మూర్, ఆదిలాబాద్ రైలు మార్గం అంచనా వ్యయం భారీగా పెరిగింది. పదేళ్లలో నాలుగింతలు పెరిగింది. 2007-08 బడ్జెట్ లో సర్వే కోసం కేంద్రం నిధులు కేటాయించింది. ఈ మార్గానికి రూ. 699 కోట్లు అవసరమని సర్వేలో తేలింది. సవరించిన అంచనా ప్రకారం రూ. 2800 కోట్లు అవసరమవుతాయని కేంద్రం ప్రకటించింది. తెలంగాణతో పాటు మరో ఏడు రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టే రైల్వే ప్రాజెక్టుల విషయంలో రైల్వేశాఖ విధివిధానాలు రూపొందించుకుంది. ఆయా ప్రాజెక్టులకయ్యే వ్యయంతో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 49 శాతం కేంద్రం భరించాలి. రూ. 2800 కోట్లు ఖర్చయ్యే ఆర్మూర్, ఆదిలాబాద్ మార్గానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 1428 కోట్లు భరించాల్సి ఉంటుంది. తుది ఒప్పందం చేసుకునే సమయంలో సమస్య తలెత్తింది. రాష్ట్ర ప్రభుత్వం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అమరుల స్ఫూర్తియాత్ర సభ వద్ద..

రణరంగం

● కోదండరాం రాకముందే శిబిరం కూల్చివేత



ఆంధ్రజ్యోతి, కామారెడ్డి, భిక్కనూరు : టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో చేపట్టిన అమరవీరుల స్ఫూర్తియాత్ర కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రణరంగంగా మారింది. ప్రొఫెసర్ కోదండరాం సభకు రాకుండా అడ్డుకునేందుకు రైతుల ముసుగులో కొందరు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ ముందు ఏర్పాటు చేసిన సభ వద్దకు వచ్చి అడ్డుకునే యత్నానికి దిగారు. కోదండరాం గోబ్యాక్, కాంగ్రెస్ ఏజెంట్.. గోబ్యాక్ అంటూ ప్లకార్డులను పట్టుకుని అమరవీరుల స్ఫూర్తియాత్రను అడ్డుకునే ప్రయత్నం చేశారు. టీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ దూసుకెళ్తూ సభా స్థలం వద్ద సౌండ్ బాక్స్‌లను, టెంట్‌ను కూల్చివేసి ఫ్లెక్సీలను చించేశారు. కుర్చీలతో, కోడిగుడ్లు, టమాటలతో విద్యార్థులపై దాడి చేశారు. కొందరు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాళ్లతో విద్యార్థులను తన్నుతూ, చేతులతో పిడి గుద్దులు గుద్దుతూ దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో పోలీసులు వారిని అసుపత్రికి తరలించారు. ఈ ఘర్షణలో కొందరు కోడిగుడ్లు, టమాటలు విసరడంతో సభా స్థలం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహంపై పడ్డాయి. ఇలా గంటకు పైగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు విద్యార్థి సంఘాలు, జేఏసీ నేతలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అప్పటికే ప్రొఫెసర్ కోదండరాంను భిక్కనూర్‌లోని బస్వాపూర్ వద్ద టీర్ఎస్ నాయకులు అడ్డుకోవడంతో స్థానికంగా వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో బస్వాపూర్ వద్ద కోదండరాంను, జేఏసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి భిక్కనూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్పీ శ్వేతారెడ్డి భిక్కనూరు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ముందస్తు జాగ్రత్తలో భాగంగా ప్రొఫెసర్ కోదండరాంను పోలీస్ వాహనాల్లో భిక్కనూరు పోలీస్‌స్టేషన్ నుంచి హైదరాబాద్‌కు తరలించారు. ప్రజాస్వామిక బద్ధంగా అమరుల త్యాగాలను గుర్తు చేసేందుకు నిర్వహిస్తున్న అమరుల స్ఫూర్తియాత్రపై రైతుల ముసుగులో టీఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని కోదండరాం ఖండిస్తున్నామన్నారు.

● **కామారెడ్డిలో ఉద్రిక్తత..**

జేఏసీ నిర్వహించిన అమరవీరుల స్ఫూర్తియాత్ర సభపై దాడి చేయడంతో కామారెడ్డిలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకు జేఏసీ ఆధ్వర్యంలో నిర వ్రహిస్తున్న అమరవీరుల స్ఫూర్తి యాత్ర కామారెడ్డికి చేరుకుంది. ఈ యాత్ర సందర్భంగా జిల్లా కేంద్రంలో బహిరంగసభను నిర్వహించాల్సి ఉంది. కోదండరాం సభాస్థలానికి రాకముందే టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతుల ముసుగులో సభా స్థలానికి చేరుకుని జేఏసీకి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేయడమే కాకుండా సభను అడ్డుకునే ప్రయాత్నాలు చేశారు. వీరికి వ్యతిరేకంగా జేఏసీ నాయకులు నినాదాలు చేస్తూ వచ్చారు. మున్సిపల్ ముందు అంబేద్కర్ విగ్రహం ఎదుట అమరవీరుల స్ఫూర్తియాత్ర సభ ఉండగా, డివైడర్ అవతల భారీ సంఖ్యలో టీఆర్ఎస్ వర్గీయులు ఉన్నారు. ఇరువర్గాలు చాలా సేపు నినాదాలతో హోరెత్తించారు. ఒక్కసారిగా విద్యార్థి సంఘాల నాయకులు తెలంగాణ ద్రోహులు ఎవరో ప్రజలకు తెలుసునని ప్రసంగం జోరుగా సాగించడంలో అప్పటికే ఆవేశంతో ఉన్న టీఆర్ఎస్ వర్గీయులు సభపైకి దాడికి వచ్చేందుకు యత్నించారు. ఈ తరుణంలో పలుమార్లు పోలీసులు అడ్డుకున్నారు. చివరికి ఇరు వర్గాల మధ్య మాటా మాటా పెరగడంలో టీఆర్ఎస్ వర్గీయులు మూకుమ్మడిగా సభపై దాడి చేసి మైకులు, సౌండ్ బాక్సులు, టెంట్‌ను పడగొట్టారు. అక్కడే ఉన్న విద్యార్థులు విద్యార్థినులపై టెంట్ పడటంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురై అక్కడి నుంచి పరుగులు తీశారు. తర్వాత విద్యార్థి సంఘాల, జేఏసీ నాయకుల మధ్య తోపులాట, దాడులు ప్రతిదాడులు జరిగాయి. పోలీసులు ఇరు వర్గాలను అడ్డుకున్నా ప్రయోజనం లేకపోయింది. ఒక దశలో టీర్ఎస్ నేతలు విద్యార్థి సంఘాల నాయకులపై, జేఏసీ నేతలు స్టేజీ మీది నుంచి తోసేసిన సంఘటలను, దాడులు సైతం చేశారు. పోలీసులు వీరిని విడదీయడానికి తీవ్రంగా శ్రమించారు.

● **ఘర్షణలో జేఏసీ నాయకులకు గాయాలు..**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో అమరవీరుల స్ఫూర్తి యాత్ర సభపై టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు దాడి చేయడంతో జేఏసీ, విద్యార్థి సంఘాల నాయకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఓ నాయకుడికి తలకు తీవ్ర గాయం కాగా మరో విద్యార్థి తోపులాటలో స్పృహ కోల్పోయాడు. కామారెడ్డిలో సభ వద్ద జేఏసీ నాయకులపై టీఆర్ఎస్ నేతలు కోడిగుడ్లు, టమాటలతో దాడులు చేశారు. ఈ దాడుల్లో జేఏసీ నాయకులు, విద్యార్థులపైనే కాకుండా పోలీసులు, జర్నలిస్టులపై టమాటలు, గుడ్లు పడటమే కాకుండా అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహంపై కూడా పడ్డాయి. అదేవిధంగా కుర్చీలతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్‌కు తలకు తీవ్ర గాయం కావడంతో పాటు, పలువురు విద్యార్థి సంఘాల నాయకులకు, పోలీసులకు స్వల్పంగా గాయాలయ్యాయి. గాయాలైన వారిని పోలీసులు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

● **అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన..**

తమపై దాడి చేయడమే కాకుండా అంబేద్కర్ విగ్రహంపై కోడిగుడ్లు, టమాటలతో దాడి చేశారని నిరసిస్తూ జేఏసీ, విద్యార్థి సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అంతలోపే టీఆర్ఎస్ వర్గీయులు ఇక్కడి నుంచి వారందరిని తీసుకెళ్లాలని లేకుంటే గొడవ పెద్దదిగా మారుతుందని పోలీసులతో వాగ్వాదం చేశారు. దాడులు చేసి చంపుతారా.. అని విద్యార్థి సంఘాల నేతలు నినదించడంతో టీఆర్ఎస్ నాయకులు కుర్చీలను వి సిరేసారు. దీంతో మళ్లీ కాసేపు అక్కడ దాడులు, తోపులాటతో మళ్లీ ఘర్షణ చోటు చేసుకుంది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి వాహనాల్లో పోలీస్‌స్టేషన్‌ను తరలించారు. తమను రెచ్చగొట్టే విధంగా నాయకులు ప్రసంగాలు చేయడంతోనే తాము స్పందించామని టీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. ఈ తోపులాటలో టీఆర్ఎస్ నాయకుడు సలీంకు టెంటుకు సంబంధించిన ఇనుపరాడ్ గుచ్చుకోవడంతో స్వల్పగాయమైంది. దీంతో ఆయనను టీఆర్ఎస్ నేతలు ఆసుపత్రికి తరలించారు.

● **కోదండరాం అరెస్టు.. స్టేషన్‌కు తరలింపు..**

అమరవీరులు స్ఫూర్తియాత్రతో ప్రొఫెసర్ కోదండరాంను జిల్లాలోని భిక్కనూరు మండలం బస్వాపూర్ వద్ద టీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. జేఏసీ , టీఆర్ఎస్ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేశారు. పోలీసులు కోదండరాంతో పాటు జేఏసీ నాయకులను అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువురి మధ్య తోపులాట జరిగింది. కోదండరాంను జేఏసీ నాయకులను అరెస్టు చేసి భిక్కనూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలోని జేఏసీ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎస్పీ శ్వేతారెడ్డి భిక్కనూరు చేరుకుని కోదండరాంను పోలీస్ వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు.

నేడు కామారెడ్డి బంద్‌కు జేఏసీ పిలుపు

అమరవీరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడంతో పాటు, నాయకులపై టీఆర్ఎస్ నాయకుల దాడికి నిరసనగా నేడు కామారెడ్డి బంద్‌కు జిల్లా జేఏసీ పిలుపునిచ్చింది. టీఆర్ఎస్ నాయకుల చర్య గర్హనీయమని, నేటి బంద్‌ను విజయవంతం చేయాలని జేసీ జిల్లా కన్వీనర్ జగన్నాథం తెలిపారు. టీఆర్ఎస్ నాయకులుప్రజాస్వామ్యాన్ని ఖూని చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

వెనకడుగు వేసే ప్రసక్తే లేదు..

● **జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం**

ఆంధ్రజ్యోతి, కామారెడ్డి : ఎంతో మంది అమరులు త్యాగఫలం, విద్యార్థులు, యువకులు, తెలంగాణ ప్రజానికం ఉద్యమ ఫలితంగా తెలంగాణను సాధించుకొని టీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని ఏర్పాటు చేసింది. కానీ ఆ టీఆర్ఎస్ తెలంగాణ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని పాలించకుండా సొంత ప్రయోజనాల కోసం అధికారాన్ని వాడుకుంటుందని రాష్ట్ర జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం తీవ్రంగా విమర్శించారు. అమరవీరుల తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకు అమరుల స్ఫూర్తియాత్రపై రైతుల ముసుగును టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం అప్రజాస్వామికం అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన మండిపడ్డారు. అమరుల స్ఫూర్తియాత్రలో భాగంగా ప్రొఫెసర్ కోదండరాం కామారెడ్డి జిల్లాకు శుక్రవారం చేరుకోగా భిక్కనూరు మండలం బస్వాపూర్ వద్ద ఆయనతో పాటు, జేఏసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా భిక్కనూరు స్టేషన్‌లోనే ప్రొఫెసర్ విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకు అమరుల స్ఫూర్తి యాత్ర ద్వారా తెలంగాణలోని సమస్యలను తెలిపేందుకు జేఏసీ జిల్లాల్లో యాత్ర చేపట్టామన్నారు. స్ఫూర్తియాత్రకు, సభలకు పోలీసులు అనుమతిచ్చారన్నారు. అయినా టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడులు చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లాకు చెందిన మంత్రికి మంజీర ఇసుక మాఫియాతో సంబంధాలు ఉన్నాయని, ఇక్కడి ఎమ్మెల్యేలు భూ దందాలు చేస్తూ కాంట్రాక్టల పేరిట కమీషన్లు దండు కుంటున్నారని ఆరోపించారు. బెల్లంపై నిషేధం విధి ంచడంతో రైతుల బతుకులు చిందరమయ్యాయని, నిజాంసాగర్ ప్రాజెక్టును పరిరక్షించాలని ఆయకట్టు రైతులకు మంజీర నీరు ఇవ్వాలని మాట్లాడేందుకు జిల్లాకు వస్తే తమపై రైతుల ముసుగులో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం అప్రజాస్వామికమన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులను, ప్రభుత్వంపై నిలదీస్తారనే ఆలోచనతో టీఆర్ఎస్ తమ జేఏసీ యాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దాడులు చేసినా రక్తాలు కారినా అమరవీరుల స్ఫూర్తియాత్రను కొనసాగిస్తా మని ఆయన తెలిపారు. జేఏసీ నాయకులు గోపాల్‌శర్మ, పిల్లి శ్రీకాంత్, పుప్పాల రవి, రాజుగౌడ్, ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కోదండరాం

ఉపాధి హామీ పనుల రికార్డులను తనిఖీ చేసిన సెంట్రల్ ఆడిట్ కమిటీ బృందం



ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న కేంద్ర బృందం

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 2016-17 సంవత్సరం తాలూకు డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాల రికార్డులను సెంట్రల్ ఆడిట్ కమిటీ బృందం ప్రతినిధులు ప్రహ్లాద్‌సింగ్, శర్మజీ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మెంట్రాజ్‌పల్లి, యానంపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులను వారు స్వయంగా పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి వివరాలను ఎంపీడీవో సురేందర్, ఏపీవో సౌజన్య, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, సీఏ దేవిసింగ్‌లను వారు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేద కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఉన్న ఊరులోనే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకాన్ని నిరుపేద కూలీలు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని బృందం సభ్యులు అధికారులకు సూచించారు. ప్రతీ ఒక్క కూలీకి 150 రోజుల పనిదినాలు కల్పించాలని కూలీలు వలసలు వెళ్లకుండా చూడాలన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల వివరాలను కూలీలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ రాధాకిషన్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

● నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి

డిచ్‌పల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాల్సిన బాధ్యత మధ్యాహ్న భోజన ఏజెన్సీలపైనే ఉందని విద్యార్థులకు వంట చేస్తున్న భోజనాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్ సూచించారు. శుక్రవారం ఇందల్వాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం పట్ల ఏజెన్సీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

గాడితప్పిన గ్రంథాలయాలు!

- సిబ్బంది కొరతతో మొక్కుబడిగా గ్రంథాలయాల నిర్వహణ
- ఉమ్మడి జిల్లాలో భారీగా ఖాళీలు
- సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విజ్ఞానభాండాగారాలు
- నేడు గ్రంథపాలకుల దినోత్సవం

విజ్ఞాన భాండాగారాలు, ఆధునిక దేవాలయాలు.. గ్రంథాలయాలు. గ్రంథాలయాల నిర్వహణను సక్రమంగా చేపడుతూ గ్రంథపాలకులు పాఠకుల సేవలో తరిస్తున్నారు. ఉద్యోగ ధర్మంతో పాటు పదుగురికి విజ్ఞానం పంచే ఉద్యోగులు గ్రంథపాలకులు పుస్తక నిధిని సరైన వరుసక్రమంలో ఉంచి చిన్నారులకు, పెద్దలకు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచే విధులు సక్రమంగా గ్రంథపాలకులు చేపడుతున్నారు. గ్రంథాలయంలో సంస్కరణలు చేపట్టిన గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని ప్రతియేటా ఆగస్టు 12న జరుపుతున్నారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

కామారెడ్డి : విజ్ఞాన బాండగారాలు విలసిల్లాల్సిన గ్రంథాలయాలు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో పలు సమస్యలతో కొట్టుమి ట్టాడుతున్నాయి. గ్రంథాలయాలను పర్యవేక్షించే లైబ్రేయన్ల కొరత వేదిస్తోంది. లైబ్రేయన్ల కొరతతో పాటు సిబ్బంది కొరతతో కాలం వెల్లదీస్తున్నారు. రోజు రోజుకు పోటీ తత్వం పెరుగుతున్న కాలంలో గ్రంథాలయాలకు నిధులు లేక సిబ్బంది లేక కొట్టుమిట్టాడుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో ఒక జిల్లా గ్రంథాలయంతో పాటు 18 శాఖ గ్రంథాలయాలు, పది గ్రామీణ గ్రంథాలయాలు, 20 పుస్తక నిక్షిప్త కేంద్రాలు సేవలందిస్తున్నాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాలు పట్టణ కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో గ్రంథాలయాలు సేవలు అందిస్తున్నాయి. కథలు, నవలలు, ఉద్యోగ పోటీ పరీక్షలకు సంబందించిన పుస్తకాలు, దిన పత్రికలు, వారపత్రికలు, మాస పత్రికలు గ్రంథాలయాల్లో పాఠకులకు అందుబాటులో ఉంటున్నాయి.

ఏడు సంవత్సరాలుగా నిధుల కొరత ..

గ్రంథాలయాలకు భవనాల కొరతతో పాటు పుస్తకాల కొరత ఉంది. అంతే కాకుండా సిబ్బంది కొరత ఉంది. పుస్తకాలు కొనుగోలు చేసేందుకు ప్రతీ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసేది. 2010 నుంచి గ్రంథాలయాలకు నిధుల కొరత ఉంది. పాలక మండలిలు ఏర్పాటు చేయకపోవడంతో నిధుల మంజూరు గురించి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకరాకపోవడంతో నిధులు కొరత గ్రంథాలయాలను వెక్కిరిస్తున్నాయి. ఏ కార్యక్రమాలు నిర్వహించాలన్న గ్రంథ పాలకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులకు చెప్పుకోలేక.. కక్కలేక.. మింగలేక విధులు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాలు నిర్వహించినప్పుడు చేతిచమురు వదులుకుంటున్నారు. గత ఏడు సంవత్సరాలుగా గ్రంథాలయాలకు నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీల నుంచి వచ్చే సెస్స్ కూడా సకాలంలో గ్రంథాలయాలకు జమకాకపోవడంతో నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారు.

ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రంథాలయాల చైర్మన్లను ప్రకటించింది. కాని డైరెక్టర్లను పూర్తి స్థాయిలో ప్రకటించకపోవడంతో ప్రేక్షక పాత్రను చైర్మన్లు పోషిస్తున్నారు.

19 గ్రంథాలయాలకు నలుగురే లైబ్రేరియన్లు..

కామారెడ్డి జిల్లాలో 19 గ్రంథాలయాలు ఉండగా 10 గ్రామీణ గ్రంథాలయాలు, 20 పుస్తక నిక్షిప్త కేంద్రాలు కొనసాగుతున్నాయి. 19 గ్రంథాలయాలు ఉండగా నలుగురే లైబ్రేయన్లు ఉన్నారు. 15 లైబ్రేయన్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతే కాకుండా కేవలం ఏడుగురు అటెండర్లు, 10 మంది పార్ట్ టైమ్ వర్కర్లు మాత్రమే ఉన్నారు. ఖాళీల భర్తీ చేపడితేనే గ్రంథాలయాలు పాఠకులకు పూర్తి సేవలను అందించనున్నాయి.

గ్రంథాలయ వారోత్సవాలు ఇలా..

కామారెడ్డి జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలను ఆగస్టు 1 నుంచి 7వ తేది వరకు
ని ం ్వ ిహా


'ఆంధ్రజ్యోతి' ఫోకస్
నిజామాబాద్ జిల్లా గ్రంథాలయం

స్తున్నారు. నిధుల కొరతతో ఎవరైన దాతలు ఆర్థిక సహాయం అందిస్తే క్విజ్, ఎస్ఏరైటింగ్, ముగ్గుల పోటీ వంటి కార్యక్రమాలను గ్రంథ పాఠకులకు విద్యార్థులకు పోటీలు నిర్వహించి వారోత్సవ కార్యక్రమాలను నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు.

నిజామాబాద్ జిల్లాలో..

ఇందూరు : నిజామాబాద్ జిల్లాలోని లైబ్రె రీయన్లతో రాష్ట్ర స్థాయిలో సమావేశం ఏ ర్పాటు చేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆయాచితం శ్రీధర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించి ఉత్తమ గ్రంధపాలకుల సన్మానం చేయడానికి నిర్ణయించారు. జిల్లాలో 84 లైబ్రెరీయన్ పోస్టులకు గాను కేవలం 34 మంది గ్రంథ పాలకులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. పనిభారం అదనం కావడంతో ఒక్కో గ్రంధపాల కుడు రెండు మూడు గ్రామీణ గ్రంధాలయాలను నిర్వహణ బాధ్యతను చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 44 బ్రాంచ్‌లు ఉండగా జిల్లా కేంద్రంలో ప్రధాన గ్రంధాలయం ఉంది. ఇందులో 67000 పుస్తకాలు వివిధ వయస్సులు వర్గాల వారికి అవసరమైన వారికి ఉపయోక్తమైనవి అంద ు బా టు లో

ఉన్నాయి. కాగా గ్రంధపాలకుల కొరతతో గ్రామీణ గ్రంథాలయాలు మొక్కుబడిగా నడుస్తున్నాయి. భారీగా ఖాళీలు ఉండటంతో గ్రంధపాలకులపై పనిభారం అధికమవుతుండటంతో పాటు పాఠకులకు విజ్ఞానం పెంచే పుస్తకాలు అందుబాటులో ఉండడం లేదు. కేవలం వార్త పత్రికలు చదివి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది.



కామారెడ్డి జిల్లా గ్రంథాలయం

కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంచాలి..



గ్రంథాలయాల్లో ప్రతి సంవత్సరం కొత్త పుస్తకాలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం ప్రతీ సంవత్సరం నిధులు మంజూరు చేస్తే గ్రంథాలయాల్లో కొత్త పుస్తకాలు అందుబాటులోకి వస్తాయి. పాఠకులకు కొత్త పుస్తకాలు రావడంతో పఠన ఆసక్తి పెరుగుతుంది. ప్రభుత్వం గ్రంథాలయాలకు పుస్తకాలను పంపించాలి.

- అరుణ్, విద్యార్థి, కామారెడ్డి

నిధుల మంజూరు కోసం కృషి చేస్తా.



కామారెడ్డి జిల్లాలోని గ్రంథాలయాలకు నిధులు మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి నిధులు మంజూరు కోసం కృషి చేస్తా. విద్యార్థులు, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న పుస్తకాలను ఉపయోగించుకొని మంచి ప్రయోజకులుగా మారాలి. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- సంపత్‌గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్, కామారెడ్డి జిల్లా

ఊరంతా.. పచ్చదనమే

పచ్చలహారం


వండ్రికల్ గ్రామంలోని ఓ ఇంటి పెరట్లో పచ్చని చెట్లు

గాంధారి : కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని వండ్రికల్ గ్రామంలో ఎటు చూసినా పచ్చదనంతో మురిసిపోతుంది. ప్రభుత్వం హరితహారంలో భాగంగా మొక్కలు నాటాలని ప్రచారం నిర్వహిస్తుంటే వండ్రికల్ గ్రామస్థులు మాత్రం స్వచ్ఛందంగా ప్రతి ఇంటిలో మొక్కలతో నింపివేశారు. ఈ గ్రామం ఎటుచూసిన పచ్చని చెట్లతో మండలంలోనే ఆదర్శంగా నిలుస్తుంది. ప్రతి ఇంటి పెరట్లో మామిడి, వేప, జామ, ఊసిరి, పండ్ల చెట్లు, పూల మొక్కలతో కిటకిటలాడుతూ ఉంటుంది. గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలు లేనిదే ఉండరని గ్రామస్థులు పెర్కొన్నారు. ఈ గ్రామానికి వెళితే ఊరిలోకి వెళ్లే వరకు ఒక్క ఇళ్లు కూడా కనిపించదు. ఎటూ చూసిన చెట్లతోనే నిండిఉండడం విశేషం. ఈ గ్రామంలో ప్రతి ఒక్కరు పూలను పెంచడం వీరికి అల వాటు. మండలంలో అన్ని గ్రామాల కంటే ఈ గ్రామంలో అభివృద్దిలో ఆదర్శంగా నిలుస్తుంది. ఈ గ్రామంలో ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రతి దాంట్లో ఐకమత్యంతో అభివృద్ధిని సాధించుకుంటారు. గ్రామంలో రోడ్లు, మురికి కాలువల సమస్య లేకుండా ప్రతి ఒక్కటి గ్రామస్థులు చేయిచేయి కలిపి అభివృద్ధిని సాధించుకున్నారు. గ్రామంలో అభివృద్ధి లోటు అనేవి లేకుండా ఉంటుంది. ఇంటి చుట్టూ చెట్లతో నిండుకోని ఊరంతా ఒక అడవి లాగా పచ్చదనంతో ఉంటుంది.


గ్రామంలోని ఓ ఇంటిముందు ఇలా..



దేశభవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంది. దేశ నిర్మాణంలో యవతే కీలకం. భారత దేశ పునాదులన్నీ యువ కిరణాలపైనే నిర్మించబడి ఉన్నాయి. అలాంటి యువతకు ప్రేరణ, స్ఫూర్తికర్త స్వామి వివేకానంద. స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడు. ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు సాగితేనే దేశ నిర్మాణం పటిష్టవంతంగా ఉండడంతో పాటు దేశానికి ఎనలేని సంపదగా యువత మారుతుంది. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

-బోధన్

యువతా.. మేలుకో!

- యువతరానిదే దేశ భవిష్యత్తు
- ఒత్తిడిలో చెడు అలవాట్లకు బానిసలు కావొద్దు
- కొరవడుతున్న తల్లిదండ్రుల పర్యవేక్షణ
- పొంచి ఉన్న ముప్పు
- నేడు ప్రపంచ యువజన దినోత్సవం

సెల్‌ఫోన్‌తో..

ఆధునీక సాంకేతికతను అందిపుచ్చుకుని సమయం విలువ తెలియకుండా యువత బిజీబిజీగా గడుపుతోంది. సెల్‌ఫోన్‌తో ఎన్ని లాభాలు ఉన్నాయో అంతేస్థాయిలో నష్టం కూడా ఉంది. వాట్సాప్, ఫేస్‌బుక్‌లో మునిగి తేలుతూ చాటింగ్‌లతో చెడు అలవాట్లను నేర్చుకుంటున్నారు. తల్లితండ్రుల నియంత్రణ లేకపోవడంతో నీలి చిత్రాలు చూడటం, అమ్మాయిలతో చాటింగ్ చేయడం వంటి సమస్యలు చివరకు యువతకు కష్టాలు తెచ్చి పెడుతున్నాయి. యువత ఉద్వేగానికి లోనై అనర్థాలు కొనితెచ్చుకుంటున్నారు.

ఫ్యాషన్‌గా సిగరేట్..

యువత సిగరేట్ తాగడం, మద్యం సేవించడం అనేక చోట్ల పార్టీలు చేసుకోవడం సాధారణంగా మారింది. స్నేహితుల బర్త్‌డేలు, న్యూఇయర్ వేడుకలు, శుభ కార్యాలలో మద్యం సేవించడం సర్వసాధారణమైంది. ఒక్కప్పుడు మద్యం షాపు ఎదుట నిలబడాలంటే పెద్దవారే వెనక్కి తగ్గేవారు. ప్రతివారం బార్లు, రెస్టారెంట్లు స్నేహితుల గదుల్లో జరిగే పార్టీలతో ఆ అలవాటకు బానిసైన యువత నేరాల బాట పడుతున్నారు. డబ్బుల కోసం తల్లిదండ్రులను కొట్టడం, దొంగతనాలకు పాల్పడటం, అత్యాచారాలు, హత్యలు, డ్రగ్స్, గంజాయి సరఫరా వంటి నేరాలకు పాల్పడుతున్న సంఘటనలు అనేకం చూస్తూనే ఉన్నాం. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడటంతో పాటు మరికొందరిని ప్రమాదాలకు గురి చేస్తున్నారు. ఈ మధ్య యువత డ్రగ్స్, హుక్కకు బానిసవ్వడం ఆందోళన కలిగిస్తుంది.

విలాసం కోసం..

విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు వక్రమార్గాలను ఎంచుకుంటున్నారు. మధ్యతరగతికి చెందిన కొందరు అమ్మాయిలు తమ స్నేహితులను చూసి తాము కూడా అలాగే ఉండాలన్న క్రమంతో తప్పులు చేస్తున్నారు. ఆర్థిక సమస్యలు, సహచరుల ప్రోద్బలంతో విలువల గురించి అవగాహన లేక పెడదోవ పడుతున్నారు.

సందర్భం

నియంత్రణ మన చేతుల్లోనే..

యువత ఒక లక్ష్యాన్ని ఏర్పచుకుని ముందుకు సాగాలి. కుటుంబ విషయాలు, విధుల ఒత్తిడి కలిగిస్తే ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరిష్కరించుకోవాలి. ప్రతిరోజు వ్యాయమం చేయడం అలవాటు చేసుకోవాలి. ధ్యానం చేస్తే ఇంకా మంచిది. ప్రణయామంతో మంచి ఫలితం ఉంటుంది. ఇష్టమైన పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి. మానవ సంబంధాలు ఎంతో కీలకం. కుటుంబసభ్యులతో పాటు గడపాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. ఫోన్ అధికంగా వాడటం మంచిది కాదు. నిద్రలేమితో బాధపడే వారిలో ఒత్తిడి అధికంగా ఉంటుంది. నిర్ణీత సమయంలో గాఢంగా నిద్రపోవాలి. దైవత్వంతో మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. పిరికి తనానికి దూరంగా ఉండాలి. అనుమానలు, అసూయలకు దూరంగా ఉండాలి. ఈ రెండు అనర్థాలని వివేకానందుడు సూచించాడు. నాయకత్వ లక్షాలు పెంపొందించుకోవాలి. ఏదైన సాధించగలమనే నమ్మకం కలిగిఉండాలి.

సినిమాల ప్రభావం ఎక్కువగా ఉంది..



ఈ మధ్యకాలంలో వస్తున్న సినిమాలతో యువత చెడుమార్గాలు ఎలా నేర్చుకోవాలనే అంశంపై సినిమాలు వస్తున్నాయి. ఆ సినిమాల ప్రభావంతోనే యువత చెడిపోతున్నారు. అలాంటి సినిమాలకు యువత దూరంగా ఉండాలి. అప్పుడే యువత చెడు మార్గాల నుండి యువత బయటకు వచ్చి మనము ఉన్నతంగా ఎదగడానికి మనకు ప్రపంచం కావాలి. ఎదిగిన తర్వాత ప్రపంచానికి మనం కావాలనే నిర్దేశాన్ని పెంచుకోవాలి.

-కార్తిక్, జనచైతన్య యూత్ అధ్యక్షులు, చిక్కడ్‌పల్లి

యువతను భవిష్యత్‌తరాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలి..



యువత రాబోయే భావితరాలకు ఆదర్శవంతులుగా ప్రభుత్వాలు తీర్చిదిద్దాలి. ఎప్పటికప్పుడు గ్రామీణ ప్రాంతాలలో యువజన సంఘాలతో వారుచేయాల్సిన కార్యాచరణతో పాటు స్వయం ఉపాధిమార్గాలపై అవగాహన పెంచాలి. ప్రభుత్వాలు యువజన సంఘాలకు ప్రత్యేకంగా సబ్సిడీ రుణాలను అందిస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి.

-రాజశేఖర్, యువజన సంఘాల మండల అధ్యక్షుడు, ఎడపల్లి



HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN SPP MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC CINEMAS ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR Cinemas Inorbit Mall 10.30,1.35,4.20,7.05,10.10
PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR Cinemas Central Mall 10.55,2.00,4.25,7.15,10.25
PVR Cinemas Froum Mall 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20
INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas Ameerpet - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis Kukatpally - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - Malkajgiri - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis Attapur - 10.10,1.10,4.10,7.10,10.10
Asian SPR Multiplex Kukatpally 10.25,4.20,7.40,10.20
Asian Cinemas Attapur 10.25,1.20,1.40,4.15,7.15,10.15
Asian Radhika Movieplex Kapra 10.30,4.20,7.20,10.20
Asian Cine Square Uppal 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
Miraj Cinemas - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK Multiplex L.B.Nagar 10.45,4.15,7.15,10.15
Asian Cinemas 10.40,1.40,4.35,4.45,7.30,10.25
Geetha Asian 10.35,1.25,4.20,7.20,10.20
SVC Cinemas కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 Cinemas 9.40,10.00,12.40,3.50,6.55,10.00

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC Cinemas సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00


PRASADS	10.15,1.15,4.15,7.15,10.15
PVR Cinemas Inorbit Mall	10.05,12.50,4.00,7.10,10.20
PVR Cinemas RK Complex	బంజారాహిల్స్ - 1.20,1.05,7.45
PVR Cinemas Central Mall	ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR Cinemas Froum Mall	10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall	10.10,1.10,4.10,7.10,10.15
INOX M.P. Mall Kachiguda	ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas Ameerpet	10.50,1.30,7.50,10.50
BIG Cinemas Shameerpet	ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis Kukatpally	కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - Malkajgiri	మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis Attapur	అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
Asian GPR Multiplex Kukatpally	ఎ/సి - 10.30,1.20,4.30,7.30
Asian Cinemas Attapur	10.45,1.40,4.25,7.25,10.40
Asian Radhika Movieplex Kapra	10.50,1.35,7.30,10.40
Asian Cine Square Uppal	10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet	10.30,1.20,4.15,7.30,10.20
Miraj Cinemas	- దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
T²	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
BVK Multiplex L.B.Nagar	11.00,1.30,4.30,7.00,10.00
Asian Cinemas	10.40,1.30,7.20,10.35
Geetha Asian	10.30,1.40,4.30,7.30
SVC Cinemas	- కరీంనగర్ 11.00,7.45,10.40
S2 Cinemas Warangal	- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45

PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25

PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15

PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35

PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20

BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30

BIG Cinemas SHAMEERPET బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM

Cinépolis KUKATPALLY మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,8.00

Cinépolis CCPL - MALKAJGIRI సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM

TIVOLI SECUNDERABAD టివోలి ఎ/సి -11.00,4.50,7.50

Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40

MIRAJ CINEMAS మీరాజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15

INOX GVK One Mall జివికె - బంజారాహిల్స్ 2.00,7.30

INOX MP Mall KACHIGUDA ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00

ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

ASIAN CINEMAS ATTAPUR - అత్తాపూర్ 10.50,4.40,10.25

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధికా ఎ/సి - కాప్రా 1.45,7.40

ASIAN SHIVA GANGA DILSUKHNAGAR ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00

MULTIPLEX BVK L.B.NAGAR బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45

Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 2.45,9.30

ASIAN CINEMAS ఎ/సి - హన్మకొండ - 1.45,4.30

GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30

S2 CINEMAS WARANGAL ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్

11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

SVC దేవి 70 ఎ/సి - జనగాం

SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్

విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మీ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ

శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ఆంధ్రజ్యోతి

16 6

బాల్కొండ

నిజామాబాద్ । శనివారం 12 ఆగస్టు 2017

బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

మాక్లూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శుక్రవారం శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సంజీవ్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్, అధ్యాపక బృందం సంజీవ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న వలంటీర్లు


గ్రామాల్లో యథేచ్ఛగా బెల్టు షాపులు

• గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా నిర్వహణ • మద్యం మత్తులో గ్రామాలు • పట్టించుకోని అధికారులు

జర దేఖో!!



తాళ్లరాంపూర్ బెల్టుషాపులో మద్యం లోడ్ చేస్తున్న దృశ్యం



బెల్ట్ షాపు వద్ద మద్యం తాగుతున్న మందుబాబులు

ఏర్గట్ల: మండలంలో బెల్ట్ దుకాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా గ్రామాల్లో మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. గుడి, బడి అని తేడా లేకుండా మండలంలోని ఆయా గ్రామాల్లో మద్యం బెల్ట్‌లు యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతి ఉన్న ఒకే ఒక వైన్‌షాపు ఉండగా తాళ్లరాంపూర్, బట్టాపూర్, తడపాకల్, గుమ్మిర్యాల్, దోంచంద లో బెల్టు షాపులు వెలిశాయి. దీంతో బెల్టు షాపుల్లో సమయాన్ని బట్టి రూ. 30 నుండి 50 వరకు అదనంగా వసూలు చేస్తారు. అంతే కాకుండా బీరు బాటిల్‌పై రూ. 10 వరకు ఫుల్‌బాటిల్‌పై ఎమ్మార్పీ రేటు కంటే సుమారు రూ. 50 వరకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో సిండికేట్‌దారులే బెల్టు షాపులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. బహిరంగా మద్యపానం సేవించడం నేరం అయిన మందుబాబులు బహిరంగా మద్యం సేవించడం జరుగుతుంది ఇంత జరుగుతున్నా ఎక్సైజ్, సివిల్ పోలీసులు పట్టించుకోవడం, అధిక ధరలకు విక్రయించడం పట్ల స్థానికులు మండి పడుతున్నారు.

'సీఎం బహిరంగ సభను జయప్రదం చేసిన మండల ప్రజలకు కృతజ్ఞతలు'

కమ్మర్‌పల్లి: శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకం శంకుస్థాపన సీఎం సభకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేసిన మండల ప్రజలకు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లుక్కగంగాధర్ ఒక ప్రకటలో కృతజ్ఞతలు తెలిపారు. సీఎం సభకు మండంలోని అన్ని గ్రామాల నుంచి 12 వేల మంది రైతులకు, మహిళలకు, యువత, ప్రజలు, కులసంఘాలు, గ్రామాభివృద్ధి కమిటీలు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరళిరావచ్చి సభను జయప్రదం చేసినందుకు మిషన్‌భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మండలపార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న టీచర్లు సంఘం నాయకులు

బాల్కొండ: కాంట్రిబ్యూటరీ సీసీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నాయకులు ఓ.రమేష్, రాజన్న, రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నామని, సీపీఎస్ విధానం రద్దు చేసేవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో రఘు. దాసు. ఆనంద్, గంగాధర్, శ్రీధర్ రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

విక్రయాలకు సిద్ధంగా వినాయక విగ్రహాలు

నంది పేట: మండల కేంద్రంలో అమ్మకానికి గణేష్ విగ్రహాలను సిద్ధం చేశారు. ఈ నె 25న వినాయక చవితి ఉండడంతో గణేషులను విక్రయించడానికి వ్యాపారులు కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాల నుంచి తీసుకువచ్చారు. నందిపేట మండల కేంద్రంలోని పలు చోట్ల విక్రయానికి పెట్టారు. ఒక్కోక్కటి రూ.2వేల నుంచి 8వేల వరకు ధర పలుకుతోంది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులు, వినాయక సంఘాలు, వీడీసీలు, కుల సంఘాలు ఇప్పటి నుంచి ముందస్తుగా పేర్లు నమోదు చేయించుకుంటున్నారు. ధర తగ్గట్టుగా అడ్వాన్స్ చెల్లిస్తున్నారు. వందల సంఖ్యలో నందిపేటలకు వినాయకులు చేరుకున్నాయి.



విక్రయించడానికి సిద్ధంగా ఉన్న గణనాథులు

పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి వినతి

ఆర్మూర్ : పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు బీజేపీ నాయకులు శుక్రవారం దిల్లీలో వినతి పత్రం సమర్పించారు. మద్దతు ధర లేనందున రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. అక్టోబర్‌లో తెలంగాణలో పర్యటించి పసుపు రైతుల సమస్యలు తెలుసుకుంటానని మంత్రి తెలిపారు. కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాటి నరసింహంనాయుడు తెలిపారు. కేంద్రమంత్రిని కలసిన వారిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, పి. సుగుణాకర్ రావు, పాపయ్యగౌడ్, తదితరులున్నారు.



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

'విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని వినతి'



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్ అర్బన్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికం గా నిర్వహించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్మూర్ తహసీల్దార్ రాజేందర్ కుమార్‌కు వినతి ప్రతం అందజేశారు. అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటిస్తానని హామి ఇచ్చి విస్మరించారని, సెప్టెంబర్ 1 న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మెమోరాండంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల శివరాజ్, పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పోల్కంవేణు, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, బోట్ల విజయ్ , పూజనరేందర్, పాలబాస్కర్, కోలు చంద్రశేఖర్, అమ్ధాపూర్ రాజేశ్, కలిగోట ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన

నంది పేట: మండలంలోని వెల్మల్ గ్రామంలో శుక్రవారం సాయిబాబా విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్టించారు. ఉదయం వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి నిలిపారు. వన్నెల్‌దాస్ పార్థసారథి విగ్రహదాతగా వ్యవహరించగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శ్రీ కేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకులు మంగి రాములు మహరాజ్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. గ్రామస్థులు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దొబ్బల రాజు, ఉపసర్పంచ్ వన్నెల్‌దాస్ శేఖర్, నాయకులు దొబ్బల సంతోష్, మచ్చర్ల దంస గంగారాం, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు లింగం, పార్థసారథి ,రాజేష్ గ్రామస్థులు ఉన్నారు.

ముప్కాల్‌లో కేజీబీవీ పాఠశాల ప్రారంభం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో నూతన విద్యా సంవత్సరానికి గానూ కస్తూర్బా గాంధీ పాఠశాల తరగతులను సర్పంచ్ ముస్కు భూమేశ్వర్ శుక్రవారం ప్రారంభించారు. మండల ఏర్పాటు కావడంతో ముప్కాల్‌లో పాఠశాల నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. అయితే తాత్కాలికంగా బాల్కొండ మండల కేంద్రంలో కొన్ని రోజులు నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు బోధించారు. ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో ముప్కాల్ మండల కేంద్రంలో తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, పాఠశాల ప్రత్యేక అధికారిణి వినోద, బాల్కొండ, ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతయ్య, శ్రీనివాస్, ఎంపీటీసీ గోపాల్, వార్డు సభ్యుడు రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీపై కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ అనుచిత వ్యాఖ్యలు తగదు

• బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆనంద్‌రెడ్డి

మాక్లూర్: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ బీజేపీ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర నాయకులు గడ్డం ఆనంద్‌రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకే బీజేపీపై అణుచిత వ్యాఖ్యలు, అవగాహన రహిత మాటలను ఖండిస్తున్నామన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నప్పటికీ సీఎం కేసీఆర్ కనీసం బీజేపీ పార్టీపై మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి నూతుల శ్రీనివాస్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు వినోద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

'రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి'



బుస్సాపూర్‌లో రైతులతో మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్

మెండోర: మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో శుక్రవారం పోచంపాడ్ ఎస్బీఐ బ్యాంక్ శాఖ మేనేజర్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ రైతులు బ్యాంక్ అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు బ్యాంక్ నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, బ్యాంక్ నుంచి కొత్త రుణాలను తీసుకోవాలని కోరారు. బ్యాంక్ నుంచి రుణాలు తీసుకున్న రైతులు బ్యాంక్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల మమతా శ్రీనివాస్, రైతులు, బ్యాంక్‌ఫీల్డ్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడికి సన్మానం

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ముదక్‌పల్లి గ్రామానికి చెందిన కళాకారుడు పాప గంగాధర్‌ను సన్మానించారు. గత 15ఏళ్ల క్రితం రోడ్డు ప్రమాదాలలో కాలు కోల్పోయినా సంగీతం ఎందరికో , హార్మోనియంలో శిక్షణ ఇచ్చారు. ఈయనకు ప్రభుత్వం ఆదుకుంటే మరికొందరికి శిక్షణ ఇవ్వగలుగుతారన్నారు. ఈకార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు చౌకే లింగం, మిమిక్రి ఆర్టీస్టు బోండ్ల ఆనంద్, జిందం నరహరి పాల్గొన్నారు.



గంగాధర్‌ను సన్మానిస్తున్న జానపద కళాకారులు

ఆంధ్రజ్యోతి
17 6
బాల్కొండ
నిజామాబాద్ । శనివారం 12 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

కమ్మర్‌పల్లి: మండంలోని బషీరాబాద్ గ్రామశివారు లు గురువారం రాత్రి అడవిపందులు దాడిచేయగా కుమ్మరిపెద్ద ముత్తన్నకు చెందిన మొక్కజొన్న పంటకు తీవ్రంగా నష్టం వాటిలింది. వర్షాలు లేక ఉన్న బోరుబావితో పాపలా కాపాడుఉకుంటున్న మొక్కజొన్న పంట చేతకందే సమయంలో పందులు నాశనం చేశాయని రైతు ముత్తన్న బావురుమన్నాడు. ఎకరం మెర మొక్కజొన్న పంటను పందులు ధ్వంసం చేవాయని తెలిపాడు

ఎంఆర్ టీకాలపై విద్యార్థులకు అవగాహన



ఏర్గట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని సెయింట్ అలాయాఉద్దిన్ పాఠశాలలో మీజిల్స్, రుబెల్లా టీకాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు శుక్రవారం మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అవగాహన కల్పించారు. మీజిల్స్, రుబెల్లా నివారణకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని అన్నారు. ఈ వ్యాధుల కారణంగా పిల్లలను మరణం వరకుదారి తీస్తాయన్నారు. ముందస్తు జాగ్రత్తగా ప్రతీ ఒక్కరు 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు పిల్లలందరికీ తప్పని సరిగా టీకాలు వేయించాలని డా. రవిశంకర్ అన్నారు. గర్భిణులకు సోకితే పుట్టబోయే శిశువుకు ప్రాణాంతకంగా మారుతుందని పేర్కొన్నారు. పిల్లల్లో వ్యాధులు సంక్రమించకముందే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ, ఏఎన్ఎంలు పాఠశాలల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ : ఎంఆర్ వ్యాక్సిన్‌పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో లింగయ్య నాయక్, డాక్టర్ అజయ్‌లు తెలిపారు. భీమ్‌గల్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆరోగ్య సిబ్బంది , ఉపాధిహామి సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 23వ తేదీవరకు అన్ని గ్రామాల్లోని 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి ఎంఆర్‌వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్గించేలా గ్రామస్థాయి సిబ్బంది కృషి చేయాలని కోరారు. సమావేశంలో వైద్య సిబ్బంది వినోద్, మారుతి, ఐకేపీ ఏపీఎం పద్మయ్య, తదితరులున్నారు.

వేల్పూర్: మీజిల్స్, రూబెల్లా వ్యాధులను నిరోధించే ఎంఆర్ టీకాపై వేల్పూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. మీజిల్స్, రూబెల్లా వ్యాధులు ఎలా సక్రమిస్తాయి. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు ఆ వ్యాధులను నివారించే ఎంఆర్ టీకా వంటి అంశాలపై వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ ప్రభాకర్ విద్యార్థులకు వివరించారు. ఈ నెల 17 నుంచి ప్రారంభమయ్యే ఎంఆర్ టీకాను 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సులోపు పిల్లలందరు తప్పకుండా తీసుకోవాలన్నారు. ఎంఆర్‌టీకా ఇచ్చే రోజు పిల్లలందరు తప్పకుండా స్కూల్‌కు రావాలన్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో..

ఏర్గట్ల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మీజిల్స్ (తట్టు), రూబెల్లాపై నివారణకు టీకా అవసరమని 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఈ టీకా వేయించాలని ప్రజలలో అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. మీజెల్స్, రూబెల్లా ప్రాణాంతకమైన వ్యాధులు కాబట్టి ప్రజలు అవగాహన చేసుకోవాలని ర్యాలీలో నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కండుకల సుదర్శన్, బాలయ్య, ఉపాధ్యాయులు ఆర్ భాస్కర్, గణేష్, అనిత, సరేష్ గంగాధర్‌లు పాల్గొన్నారు.

బడా భీమ్‌గల్‌లో విద్యార్థులకు దుస్తుల పంపిణీ



విద్యార్థులకు టై-బెల్టులు అందజేస్తున్న యువకులు

బీమ్‌గల్ : భీమ్‌గల్ మండలంలోని బడాబీమ్‌గల్‌లో గ్రామ యువజన ఐక్యత సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం టై-బెల్టులను అందజేసినట్లు యువతనాయకులు తెలిపారు. గ్రామంలోని పదకొండు యువజన సంఘాలు కల్సి ఐక్యతా సంఘం ఏర్పడి ఆయాసంఘాల వారు సేకరించిన 25వేయిల విరాళాలతో 3వందల మంది విద్యార్థులకు బై-బెల్టులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తీగల బన్ని, గోపాల్, శ్రీకాంత్‌గౌడ్, అశోక్, ముల్క అరుణ్, రంజిత్, గోపి, ప్రవీణ్, విజయ్, శ్రీను, మహేందర్, ప్రశాంత్, ఆనంద్, రఘు, ఉపేందర్, గంగాధర్, మోహన్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

దూదిగాంలో..

మెండోర: మండలంలోని దూదిగాం నెహ్రూనగర్ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఎంపీటీసీ బాబా ఏకరూప దుస్తువును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బాబా మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ప్రతిరోజు పాఠశాలకి వచ్చి చదువుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని , బాగా చదివి జీవితంలో పైకి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, ఉపాధ్యాయులు రవిచందర్, శ్రీరామ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బోదెపల్లిలో..

బాల్కొండ: బాల్కొండ మండలంలోని బోదెపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ఏకరూక దుస్తులను గ్రామ సర్పంచ్ గుర్రం నారాయణ శుక్రవారం పంపిణీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు రెండు జతల చొప్పున దుస్తులు ఆర్వీఎం ద్వారా మంజూరయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు పాఠశాలలో కల్పించే సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రతి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓ. రమేష్, టిఆర్ఎస్ నాయకుడు గణేష్, ఉపాధ్యాయులు బి.శంకర్ రావ్, లలితాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

జాన్కంపేట్‌లో గొర్రెల పంపిణీ

వేల్పూర్: ప్రభుత్వం కురుమ, యాదవ కులాల అభివృద్ధి కోసం సబ్సిడీపై అందజేస్తున్న గొర్రెలను శుక్రవారం జాన్కంపేట్ గ్రామ లబ్ధిదారులకు స్థానిక సర్పంచ్ రంగు అనిల్‌గౌడ్, ఎంపీటీసీ గాదెపల్లి సత్యనందంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ గారి నాయకత్వంలోని ప్రభుత్వం కులవృత్తుల వారి సంక్షేమం కోసం పలు సబ్సిడీ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అందులో కుర్మ, యాదవ కులస్తులకు 75 శాతం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. గొర్రెలకు సుస్తి చేస్తే వెంటనే వెటర్నరీ వైద్యులను సంప్రదించి చికిత్స చేయించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 16 మందికి 336 గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సబ్సిడీ గొర్రెలు వర్షాకాలంలో మొలిచే కోరింత చెట్టు ఆకులను మేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్ని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పచ్చల నడ్కుడ సొసైటి వైస్ చైర్మన్ కొలిప్యాక్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ జూలయోసెపు, కుర్మ యాదవ సంఘం పెద్దలు, సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

వక్ఫ్ భూమిలో నిర్మాణాలను నిలిపి వేయించాలని వినతి

భీమ్‌గల్ : భీమ్‌గల్ మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 36లో గల వక్ఫ్ భూమిలో చేపట్టిన నిర్మాణాలను నిలిపివేయించాలని భీమ్‌గల్ 12వ వార్డు సభ్యుడు ఖలీం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బోడ్డు భూపతి తండ్రి రాడి బలరాం భీమ్‌గల్ లోని పెట్రోల్‌బంక్ ముందు వక్ఫ్ భూమిని కొనుగోలు చేయడాన్ని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఆ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించారన్నారు. అయినప్పటికి సదరువ్యక్తి నిర్మాణాలు చేపట్టడంతో స్థానిక కార్యదర్శి డీపీవో , తహసీల్దార్‌కు కూడా వివరించారు. అయినా షట్టర్స్ నిర్మించి, దానిపై ఫ్లోర్ నిర్మాణం చేసడుతున్నారని తెలిపారు. ఇందుకు ఏలాంటి అనుమతి పొందలేదని, జిల్లా అధికారికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి వక్ఫ్ భూమిని తమ ఆధీనంలోకి తీసుకుని సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మహ్మద్‌ఖలీం కోరారు.

‘అమరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడం సరికాదు’

ఆర్మూర్ అర్బన్: కామారెడ్డి జిల్లాలో ప్రొఫెసర్ కోదండరాం నిర్వహించిన అమరుల స్ఫూర్తి యాత్రను టీఆర్ఎస్ నాయకులు అడ్డు కోవడం సరికాదని సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు పల్లెపు వెంకటేశ్, కుతాడి ఎల్లయ్య ఒక ప్రకటనలో అన్నారు. స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎందరో యువకులు, ఆత్మ బలిదానాలు చేసుకోని సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కహామీ నెరవేరడం లేదని విమర్శించారు. బతుకు తెలంగాణ కోసం అమరుల స్ఫూర్తితో యాత్ర చేస్తున్న కోదండరాంను అరె స్టు చేయడం దారుణమన్నారు.

ధర్మశాల నిర్మాణానికి భూమిపూజ

● ధర్మశాల నిర్మాణానికి రూ. 7.50 లక్షలు విరాళం

వేల్పూర్ : మండలంలోని అంక్సాపూర్ సంతమల్లన్న గుట్టపై ఆలయం వద్ద ధర్మశాల నిర్మాణానికి అంక్సాపూర్ గ్రామవాసి తుమ్మల క్రిష్ణరెడ్డి చిన్నమ్మ (ట్రస్టు మెట్‌పల్లి) వారి రెండవ కుమారుడు ప్రముఖ బిల్డర్ తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి ఆయన సతీమణి సృజన విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం ధర్మశాల నిర్మాణానికి వారు భూమిపూజ చేసిన అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మశాల పూర్తి నిర్మాణానికి అవసరమైన రూ. 7.50 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. అంక్సాపూర్ గ్రామ ఆరాధ్య దైవం , తమింటి ఇలవెల్పు దేవునిగా కొలుస్తున్న సంతమల్లన్న ఆలయం వద్ద ధర్మశాల నిర్మాణానికి తన కుటుంబ సభ్యుల మధ్య తన చేతుల మీదుగా భూమిపూజ చేయడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. సంతమల్లన్న దేవుని అనుగ్రహం, తన తల్లిదండ్రుల ఆశిస్సులతో తాను అన్ని విధాల మంచి స్థాయిలో రాణిస్తున్నానని అన్నారు. ఇకముందు కూడా గ్రామాభివృద్ధికి, దైవ సేవకార్యక్రమాలు చేయడాని తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అనంతరం దాత శ్రీనివాస్‌రెడ్డి దంపతులను గ్రామాభివృద్ధి కమిటీ సన్మానించి ధర్మశాలను నిర్మిస్తున్నందుకు ఆయన కుటుంబ సభ్యులకు వీడీసీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి వంశ సభ్యులు అంక్సాపూర్ అశోక్‌రెడ్డి కుమారుడు అశ్విన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి దంపతులు, విద్యాపాల్‌రెడ్డి దంపతులు, స్థానిక సర్పంచ్ పెద్ద ఇస్తారీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, సంతమల్ల దీక్ష స్వాములు, ఆలయ అర్చకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది

మెండోర: పిల్లల్లో నులిపురుగులు ఉండడం వల్ల వారికీ ఆరోగ్య సమస్యలు వస్తాయని ఏఎన్ఎం ప్రమీల అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో శుక్రవారం కస్తూర్బా గాంధీ పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాలలో , ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. 1 నుంచి రెండు సంవత్సరాలలోపు పిల్లలకు సగం, రెండు నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు ఒక మాత్ర చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి. జ్యోతి, సుజాత, కనకతారా, ఏ.జ్యోతి, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మోర్తాడ్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్త గాయిత్రి మాట్లాడుతూ ఎడాది నుంచి 19 ఏళ్ల వయస్సు లోపు పిల్లలందరు తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. ఈ మాత్రల వల్ల రక్తహీనత, ఆకలిమందగింపు, వంటి సమస్యలు దూరమవుతా యన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగం అశోక్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, గిరిధర్, శంకర్, పుష్ప, గాయిత్రి , విద్యార్థులు పాల్గొన్నారు.


1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి





Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

వయసు: 55 ఏళ్లు మించరాదు

అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7

చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001

వెబ్‌సైట్: www.tscab.org

నోటిఫికేషన్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030

వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

మానవ శరీరం


1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

		17) ఎ	27) ఎ	37) సి	47) డి
1) సి	9) బి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
2) బి	10) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
3) ఎ	11) సి	20) బి	30) ఎ	40) సి	50)డి
4) డి	12) ఎ	21) ఎ	31) ఎ	41) బి	51) సి
5) బి	13) సి	22) ఎ	32) సి	42) సి	52) సి
6) ఎ	14) బి	23) ఎ	33) డి	43) బి	53) సి
7) డి	15) డి	24) సి	34) బి	44) సి	54) బి
8) సి	16) డి	25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

ఢిల్లీ వెళ్లిన కలెక్టర్ యోగితారాణా

నిజామాబాద్ అర్బన్: కలెక్టర్ యోగితారాణా శుక్రవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం ఢిల్లీ వెళ్లిన కలెక్టర్ ఆదివారం తిరిగి విధుల్లో చేరనున్నారు. మాజీ సీనియర్ ఐఏఎస్ ఇంట్లో జరిగే వివాహానికి కలెక్టర్ హాజరుకానున్నట్లు సమాచారం.

14న సదరం క్యాంప్ వాయిదా

పెద్దబజార్: ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 14వతేదీన నిర్వహించే సదరం క్యాంప్ ఈనెల 21న నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న శ్రీకృష్ణాష్టమి సందర్భంగా సదరం క్యాంప్ వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.

ఎంప్లాయ్‌మెంట్ కార్డులు, లాప్స్ అయిన కార్డులకు తిరిగి రెన్యూవల్

పెద్దబజార్: ఎంప్లాయ్‌మెంట్ కార్డులు రెన్యూవల్, ల్యాప్స్ అయిన అభ్యర్థులకు తమ యొక్క ఎంప్లాయ్‌మెంట్ కార్డులను రెన్యూవల్ చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి మోహన్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ల్యాప్స్ అయిన ఎంప్లాయ్‌మెంట్ కార్డులు 0101- 2000 నుంచి 31-07-2017 వరకు మధ్యన ల్యాప్స్ అయిన ఎంప్లాయి మెంట్ కార్డులకు తిరిగి రెన్యూవల్ చేయడానికి అభ్యర్థులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

తడపాకల్ తెలుగు పండితుడు దేశ్‌ముఖ్ ప్రవీణ్ శర్మకు ఆటా-2017 పురస్కారం

ఏర్గట్ల: మండలంలోని తడపాకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలగు పండితుడు దేశ్‌ముఖ్ ప్రవీణ్‌శర్మకు ఆటా-2017 ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. తెలగు భాషలు వృద్ధి అలాగే విద్యార్థుల చేత అనేక రచనలు చేస్తున్నందుకు ఈ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని అక్టోబర్ 10న ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలో అందుకోనున్నారు. ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పురస్కారం వచ్చినందుకు చాలా ఆనందం వ్యక్తం చేశారు.

సిలబస్‌లో ఇక గ్రామీణ అభివృద్ధి

● గ్రామీణ సంస్థల జాతీయ మండలితో తెలంగాణ యూనివర్సిటీ ఎంవోయూ



క్యాంపస్ కబుర్లు

యూనివర్సిటీలో ఎంవోయూ పత్రాలను మార్చుకుంటున్న దృశ్యం

డిచ్‌పల్లి: గ్రామీణ సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ విశ్వవిద్యాలయం శుక్రవారం గ్రామీణ సంస్థల జాతీయ మండలితో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌సీఆర్‌ఐ) తరపున ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ ప్రసన్నకుమార్, మెంబర్ సెక్రెటరీ మనోజ్‌కుమార్, టీయూ తరపున వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ సాంబయ్య, రిజిస్ట్రార్ విద్యావర్ధిని ఈ ఎంవోయూ పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎన్‌సీఐఆర్ చైర్మన్ డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ టీయూ అందిస్తున్న వివిధ కోర్సులోని సిలబస్‌లో గ్రామీణ సుస్థిర అభివృద్ధి అంశాలు ఉండే విధంగా ఈ ఎంవోయూ దోహదపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంత పరిస్థితులు, సమస్యలు, సవాళ్ల, పరిష్కారాలు, గ్రామీణుల పాత్ర అంశాలపై ప్రతిభింభించే విధంగా ఈ సిలబస్‌లో రూపకల్పన జరగాలన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 13 సెంట్రల్ యూనివర్సిటీలతో ఈ అవగాహన ఒప్పందం కుదుర్చుకొని పని ప్రారంభించామని తెలంగాణ యూనివర్సిటీ 14వ యూనివర్సిటీ అని డాక్టర్ ప్రసన్నకుమార్ తెలిపారు. కరువు నివారణ, రుణభారం, రైతుల ఆత్మహత్యలు, సామాజిక సమస్యలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనే ధ్యేయంగా సిలబస్‌లో ప్రాక్టికల్ తరగతులు నిర్వహించాలని ప్రసన్నకుమార్ పిలుపునిచ్చారు. వైస్‌ఛాన్స్‌లర్ ఆ చార్య సాంబయ్య మాట్లాడుతూ ఈ ప్రతిష్ఠాత్మక సంస్థతో ఎంవోయూ ఒప్పందం తెలంగాణ యూనివర్సిటీ చరిత్రలో గొప్ప మలుపు అన్నారు. ఐక్యరాజ్యత సమితి సూచించిన మిలినియం డెవలప్‌మెంట్ కోర్సు సాధనకు విద్య, గ్రామీణ అభివృద్ధి కీలకమని సాంబయ్య తెలిపారు. చదువుల్లో, సిలబస్‌లో సుస్థిర అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గ్రామీణ సంస్థల జాతీయ మండలి మెం బర్ సెక్రెటరీ డాక్టర్ మ నోజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు గ్రామీణా భివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందన్నారు. ఉన్నత విద్యలో అన్ని కోర్సుల్లో గ్రామీణాభివృద్ధి అంశాలు ప్రతి ఫలించాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులకు, అధ్యా పకులకు, పరిశోధ కులకు ఆర్థిక సహాయం అందిస్తామని త్వరలోనే అధ్యాపకులకు టీయూలో రెండు రో జుల వర్క్‌షాప్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ విద్యావర్ధిని, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రవీణబాయి, ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ సంకట రాజారాం, అధ్యాపకులు, ఎకనా మిక్స్, సోషల్‌వర్క్, ఎడ్యుకేషన్, మాస్‌కమ్యూనికేషన్, ఈకామర్స్, స్టాటిస్టిక్స్, ఇతర విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొని గ్రామీణ సంస్థల జాతీయ మండలి ప్రతినిధులతో అభిప్రాయాలు వ్యక్తం చేశారు. యూజీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'కోదండరాం యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం'



మాట్లాడుతున్న తాహెర్‌బిన్ హందాన్

నిజామాబాద్ అర్బన్: అమరవీరుల స్ఫూర్తి యాత్రను పోలీసులు అడ్డుకొని కోదండరాంను అరెస్టు చేయడం అప్రజా స్వామిక చర్య అని డీసీసీ అధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్ఫూర్తియాత్రకు పోలీసులు అను మతిచ్చి తిరిగి అడ్డుకోవడం దారుణమన్నారు. శాంతియుతంగా యాత్ర చేస్తున్న వారిపై లాఠీచార్జి చేసి అరెస్టు చేయడం ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఎక్కడ తమ లోపాలు బయటపడుతాయోనన్న భయంతోనే యా త్రను అడ్డుకున్నాయని విమర్శించారు.

'రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోంది'

రాష్ట్రంలో టీఆర్ఎస్ రాక్షసపాలన కొనసాగిస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో అ న్నారు. ఎక్కడ తమ భాగోతం బయటపడుతుందోనని సీఎం కేసీఆర్ భయపడుతున్నారన్నారు. తనతో పాటు తెలంగాణ ఉ ద్యమంలో పనిచేసిన వ్యక్తి మాట్లాడితే తమ ప్రభుత్వం కూ లి పో తుందని సీఎం కేసీఆర్‌కు భయంపట్టుకుందని ఆయన విమర్శించారు.

నేడు జిల్లాలో టీజేఏసీ అమరుల స్ఫూర్తి యాత్ర

ఇందూరు: తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గడుతూ చేపట్టే అమరుల స్ఫూర్తియాత్ర నిర్వ హించనున్నారు.ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైన అమర స్ఫూర్తి యాత్రను భిక్కనూరు వద్ద పోలీసులు అడుకున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘాలు, జేఏసీ నాయకులు, నిజామాబాద్ జిల్లాలో చేపట్టే నాల్గో విడత యాత్రను ఎట్టి పరిస్థితుల్లో చేపట్టాలని యోచిస్తున్నారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కామారెడ్డి ఘటన నేపథ్యంలో హైదరాబాద్‌కు వెళ్లిన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం రెండో రోజు జిల్లాలోని భిక్కనూరు మీదుగా బాన్సువాడ, కోటగిరి, వర్ని మీదుగా బోధన్ పట్టణంలో జరిగే బహిరంగ సభలో కోదండరాం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అక్కడి నుంచి సాయంత్రం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ మైదానం పరిసరాల్లో బ హిరంగ సభ నిర్వహించనున్నారు. కామారెడ్డిలో టీఆర్ఎస్ నాయకులు సభను అడ్డుకోవడానికి దాడులు చేయడంతో జేఏసీ నాయకులు ఎలాగైనా సభ నిర్వహించాలని సమాయతమవుతున్నారు. సభను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు.

దొంగ నేనే.. దొర నేనే..!

● తన బంగారాన్ని తానే దొంగిలించి.. పోలీసులను తప్పుదోవ పట్టించిన మహిళ

ఖిల్లా: దొరికితేనే దొంగ అనే సామెతను నిజం చేస్తూ నగరంలో ఒక మహిళ తన ఇంట్లో బంగారాన్ని తానే దొంగతనం చేసి పోలీసులకు తప్పుదోవ పట్టించిన ఘటన వెలుగులోకి వచ్చింది. నగరంలోని అహ్మద్‌పురకాలనీలో నివాసం ఉండే పర్వీన్ అనే మహిళ రంజాన్ మాసంలో తన ఇంట్లో దొంగతనం జరిగిందని పోలీసులకు సమాచారం ఇచ్చింది. తన ఇంటిలో నుంచి సుమారు 80 తులాల బంగారు ఆభరణాలను దుండగులు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు తెలిపింది. ఈ ఘటన రంజాన్ నెలలో నగరంలో సంచలనం సృష్టించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం ప్రాంతంలో ఇంత పెద్ద దొంగతనం జరగడంతో ఆ ప్రాంతంలో ప్రజలు ఉలిక్కిపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసుకు సంబంధించిన వివరాలను సేకరించారు. పోలీస్ కమిషనర్ కార్తికేయ, ఏసీపీ ఆనంద్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. నిందితుల కోసం క్లూస్‌టీంతో పరిశీలించారు. కేసును ఛేదించడాన్ని ఛాలెంజింగ్ తీసుకున్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. దొంగతనం కేసును ఛేదించేందుకు పోలీసులు గత మూడు నెలలుగా అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఆమె ఇంటి సమీపంలో నివాసం ఉండే ఓ విద్యార్థిని, ఆయన కుటుంబసభ్యులను సైతం మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చి విచారణ జరిపారు. అయినప్పటికీ వాస్తవాలు బయటకు రాలేదు. దీంతో పోలీసులు ఆమె సెల్‌ఫోన్ కాల్ డాటా ఆధారంగా వాస్తవాలను వెలికి తీశారు. వాస్తవంగా తన వద్ద ఉన్న బంగారాన్ని బోధన్ రోడ్డులోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తా కట్టు పెట్టిందని తెలిసింది. ఆమెకు సుమారు రూ.5లక్షల వరకు అప్పు ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నేరం అంగీకరించినట్లు నగర ఇన్‌స్పెక్టర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. పోలీసులను తప్పుదోవ పట్టించినందుకు, పోలీసు ల సమయాన్ని వృథా చేసినందుకు నేరంగా ఆ మెపై కేసు నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఆమె ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టిన బంగారాన్ని సైతం తీసుకొస్తామని ఇన్‌స్పెక్టర్ సుభాష్‌చంద్రబోస్ చెప్పారు. ఈ కేసు ను 45 రోజుల్లో వ్యూహాత్మకంగా ఛేదించేందుకు సీసీఎస్ ఎస్సై సురేష్, రెండో టౌన్ ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది సాబేర్, సురేందర్, భూపతి, కార్ బాజీ, సుభాషలు సహకారాన్ని అందించారని తెలిపారు.



పోలీసుల అదుపులో నిందితురాలు

ఆంధ్రజ్యోతి

నిజామాబాద్ అర్బన్

5

నిజామాబాద్ I శనివారం 12 ఆగస్టు 2017

నిజామాబాద్ దక్షిణం I నిజామాబాద్ ఉత్తరం

ప్రొఫెసర్ లింబాద్రిని కలిసిన టీఎన్‌జీవోస్ నాయకులు

సుభాష్‌నగర్: ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రిని నిజామాబాద్ టీఎన్‌జీవోస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. ప్రొఫెసర్ లింబాద్రి నూతనంగా ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలకకిషన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ లింబాద్రికి ఆయన సేవలను గుర్తించి ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు, ఎంపీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రొఫెసర్ లింబాద్రిని కలిసిన వారిలో టీఎన్‌జీవోస్ ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి తదితరులున్నారు.

భక్తిప్రపత్తులతో సంకష్ట చతుర్థి పూజలు



సార్వజనిక్ గణేష్ ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో భక్తులు భక్తిప్రపత్తులతో శుక్రవారం సంకష్టహర చతుర్థి పూజలను నిర్వహించారు. గణపతి ఆలయాల్లో వేదపండితులు వేదమంత్రోచ్చరణల మధ్య గణపతికి పంచామృత అభిషేకాన్ని అష్టోత్తర గరిక పూజను జరిపారు. భక్తులు గణపయ్యా మా కష్టాలను తొలగించి మాకు రక్షగా ఉండూ అని కోరుకుంటూ మోదకాలను, లడ్డూలను నైవేద్యంగా సమర్పించుకున్నారు. నగరంలోని సార్వజనిక్ గణేష్ ఆలయంలో పశుపతిశర్మ, రఘుశర్మ పూజలను నిర్వహించారు. ఖిల్లా రఘునాథ చెరువు వద్ద మహాగణపతి ఆలయంలో అర్చకుడు గణపతికి సిందూరసమర్పణ చేశారు. సిద్దివినాయక ఆలయంలో భక్తులు సామూహిక సంకష్టహర చతుర్థి పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు భూషణా చారి, మురళి, రాజుశర్మ, అభిమన్యు, శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రామ్మోహన్‌రావు

'శాస్త్రీయ స్ఫూర్తికి ప్రతీక.. పీఎం భార్గవ'

నిజామాబాద్ అర్బన్: విజ్ఞాన శాస్త్రాన్ని, హేతువాద దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి పీఎం భార్గవ అని జేవీవీ జాతీయ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్‌రావు అన్నారు. శుక్రవారం నగరంలోని గౌతమీ డిగ్రీ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సీఎం భార్గవ సంస్మరణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శాస్త్ర పరిశోధనలో ప్రజల పక్షాన నిలిచి మూఢనమ్మకాలను వ్యతిరేకించిన అభ్యుదయవాది భార్గవ అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు కోయేడి నర్సింలు, జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా రామారావు, వక్తలు ప్రసాద్‌రావు, విజయ ఆనంద్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

భర్త వేధింపులు భరించలేక గృహిణి ఆత్మహత్య

- అదనపు కట్నం కోసం చిత్రహింసలు

ఖిల్లా: పెళ్లి జరిగి ఏడాది కూడా కాలేదు. అప్పుడే ఆమెకు నూరెళ్లు నిండాయి..సంసార సుఖాలు అనుభవించకుండానే తనువు చాలించింది. అదనపు కట్నం కోసం భర్త వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది. నాలుగో టౌన్ ఎస్సై మధు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని ఎల్లమ్మగుట్టకు చెందిన నోములసంజన(23)అనే గృహిణి శుక్రవారం ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సంజనకు గతేడాది డిసెంబర్4న కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గండిగోపాల్‌రావ్‌పేట్‌కు చెందిన నోముల శ్రీనివాస్‌రెడ్డితో వివాహం జరిగింది. శ్రీనివాస్‌రెడ్డి వృత్తిరీత్యా బెంగళూరులోని కరూర్ వైశ్యబ్యాంకులో పనిచేస్తుంటాడు. దీంతో తమ భార్య సంజనను తనతోనే బెంగుళూరుకు తీసుకెళ్లాడు. అయితే అదనపు కట్నం కోసం సంజనను వేధించడం మొదలు పెట్టాడు. భర్త పెట్టే చిత్రహింసలను భరించలేక విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపింది. ఆమె తెలిపిన సమాచారం ప్రకారం తల్లిదండ్రులు బెంగుళూరుకు వెళ్లి సంజనను తమతో తీసుకొచ్చారు. మనస్థాపానికి గురయిన ఆమె వచ్చిన కొద్ది రోజులకే ఆత్మహత్య చేసుకుంది. శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరు లేనిది చూసి ఫ్యాన్‌కు తన చున్నితో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబసభ్యులు గమనించి చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సమాచారాన్ని పోలీసులకు అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అదనపు కట్నం వేధింపుల చట్టం ప్రకారం శ్రీనివాస్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధు తెలిపారు.

తాగుడికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య

ఖిల్లా: అంబేద్కర్‌కాలనీకి చెందిన హమాలీ కూలీ విజయ్ (40) ఆత్మహత్య చేసుకున్నాడు. కల్లుకు బానిసైన విజయ్ అన్యమనస్కంగా ఉంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం తన ఇంటి సమీపంలోని ఒక మూడంస్థుల భవనంపైనుంచి దూకాడు. అతడి భార్య లేదు. ఇద్దరు పిల్లలున్నారు.

బృందావనం క్లాత్ షోరూం యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ

లేబర్ కార్యాలయం ఎదుట ధర్నా

పెద్దబజార్: నగరంలోని బృందావనం క్లాత్ షోరూంలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం శివాజీనగర్‌లోని లేబర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు రాజు మాట్లాడుతూ బృందావనం క్లాత్ షాపింగ్‌మాల్‌లో పనిచేసిన 18 మంది కార్మికులకు చెల్లించాల్సిన జీతాలు, బోనస్, కమీషన్, పీఎఫ్, సర్వీస్ డబ్బులను చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. వాయిదాలు వేస్తూ చర్యల పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. షాప్స్ ఎస్టబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం కార్మికులకు రావాల్సిన బకాయిలను చట్టప్రకారం ఇప్పించాలన్నారు. కార్మిక శాఖ అధికారి ఎదుట జరిగిన చర్చలు విఫలమై తిరిగి 16వ తేదీన మళ్లీ చర్చలు జరుగుతాయని తెలిపారు. యాజమాన్యం స్పందించకపోతే షాపింగ్‌మాల్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిశోర్, శేఖర్, అరవింద్, మాధవి, అనిత, సంధ్య, చంద్రమోహన్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో యువజన దినోత్సవం

ఇందూరు: రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమానికి ప్రధాన వక్తగా ప్రముఖ రచయిత ప్రేరణ తరగతుల శిక్షకుడు శేషాద్రి విచ్చేసి యువకులకు లక్ష్య సాధనపై అవ గాహన కల్పించారు. స్మార్ట్ అనే విధానంలో ఎలా తాము అనుకున్న లక్ష్యాలను సాధించి విజయాలు పొందవచ్చే వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జితేంద్ర మాలానీ, కార్యదర్శి బాస ప్రకాష్, ప్రోగ్రాం చైర్మన్ పురుషోత్తం పటేల్, ప్రతినిధులు రంజిత్‌సింగ్, దిలీప్, బాబురావు, ఆకుల అశోక్, దర్శన్ సింగ్, లింబారెడ్డి, విశ్వనాథ్, వేదప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన యజ్ఞం



యజ్ఞం చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: నగరంలోని చక్రంగుడిలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామికి శ్రావణ మాసం పురస్కరించుకొని సుదర్శన మహాయాజ్ఞాన్ని నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో వేద పండితుడు హయగ్రీవాచార్యులు వేద మంత్రోచ్చరణల మధ్య అర్చకుడు కంధాళై నర్సింహామూర్తి పుణ్యాహవచనం, స్థాపిత దేవతలకు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పండితులు సముద్రాల రంగాచార్యులు, కంధాళై విజయ భూషన్, తులసీ సుదర్శనచార్యులు, గోవర్ధనం కృష్ణమాచార్యులు, భార్గవాచార్యులు, కలకుంట్ల శ్రీధరాచార్యులు, సందుగుల వెంకటరమణా చార్యులు, కంధాళై నాగరాజ చార్యులు, శశాంక్, మహేష్ పాల్గొన్నారు.

'సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి'

పెద్దబజార్: సెప్టెంబర్ 2, 3 తేదీల్లో సీఐటీయూ జిల్లా మహాసభలు జయ ప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం నామ్‌దేవ్‌వాడలోగల సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఐటీయూ అనేక సంవత్సరాలుగా జిల్లాలో పనిచేసే వివిధ రంగాల కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారన్నారు. కార్మిక, ఉద్యోగుల సమస్యలతో పాటు సమాజంలో ఇతర ప్రజానీకం ఎదుర్కొం టున్న సమస్యలపైన వారు చేస్తున్న పోరాటాలకు అండగా నిలబడుతున్నదన్నా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల జిల్లా పెద్ద కుటీర పరిశ్రమగా ఉన్న బీడీ కార్మికుల ఉపాధి దూరమయ్యారని అసంఘటిత కార్మికులుగా ఉన్న హమాలీ, బిల్డింగ్‌స్టాఫ్, ఎంప్లాయిస్, ఆటోకార్మికులకు ఎటువంటి రక్షణ చర్యలు లేవు ఇప్పటికే ప్రభుత్వ పని సంస్థల్లో పనిచేసే అంగన్‌వాడి, ఆశ, మధ్యహ్న భోజనం, ఐకేపీ, మున్సిపల్, గ్రామ పంచాయతీ, కార్మికులు అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రామిక మహిళా కన్వీనర్ నూర్జహాన్ పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ను అభినందించిన ఎమ్మెల్యే

ఇందూరు: సీఎం సభకు నగరం నుంచి భారీగా జనాన్ని తరలించినందుకు 35వ డివిజన్ కార్పొరేటర్ దండు అనసూయను ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త అభినందించారు. శుక్రవారం ఎల్లమ్మగుట్టలోని ఆమె నివాసానికి వెళ్లి ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 35వ డివిజన్ నుంచి సుమారు 15 వాహనాల్లో భారీ ఎత్తున సీఎం సభకు మహిళలను తరలించడంలో కార్పొరేటర్ అనసూయ, టీఆర్ఎస్ నాయకులు దండుశేఖర్‌లు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఆకుల సుజాత, స్థానిక కార్పొరేటర్ పంచరెడ్డి నర్సుబాయి, టీఆర్ఎస్ నాయకులు పంచరెడ్డి సూరి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్ అర్బన్: అమరుల స్ఫూర్తి యాత్ర పేరు తో తెలంగాణ జిల్లాలో టీఎస్‌జేఏసీ చైర్మన్ కోదండరాం యాత్రను ప్రభుత్వం అడ్డుకోవడానికి నిరసనగా నగరంలోని ధర్నాచౌక్‌లో శుక్ర వారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. శుక్రవారం బస్వాపూర్‌లో కోదండరాం స్ఫూర్తియాత్రను అధికార పార్టీ బృందాలు అడ్డుకోవడం, రాళ్లు, గుడ్ల తో కొట్టడం దారుణమన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు మాట్లాడే హక్కు ప్రశ్నించే హక్కులను టీ ఆర్ఎస్ ప్రభుత్వం కాలరాస్తుందని రాబోయే రోజుల్లో ప్రజలే టీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతా రన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) నాయకులు వేల్పూర్ భూమయ్య, ము రళి, రవి, పీడీఎస్‌యూ నాయకులు సరిత, సౌందర్య, అన్వేష్, మహేందర్ పాల్గొన్నారు.

టీజీవీపీ ఆధ్వర్యంలో నిరసన

జిల్లాలో యాత్ర చేపట్టిన కోదండరాంను అరెస్టు చేయడం పట్ల టీజీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో శుక్రవారం మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బానుచందర్, నాయకులు ప్రశాంత్, సాయికృష్ణ పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లా నియంత్రణకు

ఎంఆర్ టీకాలు వేయించాలి

ఇందూరు: మీజిల్స్ రూబేల్లా వ్యాధి నియంత్రణకు ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు జయశ్రీ, డాక్టర్ భాగ్యలక్ష్మీ అన్నారు. శుక్రవారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీజిల్స్, రూబేల్లా వ్యాధులు వైరస్ ద్వారా సోకుతాయని చెప్పారు. ప్రధానంగా వ్యాధి సోకిన వారు దగ్గడం, తుమ్మడం ద్వారా వచ్చే తుంపరలతో ఒకరి నుంచి వెరొకరికి వ్యాపిస్తుందన్నారు. తట్టు వలన అతిసారం, న్యూమోనియా, నోటి పూత, చెవి ఇన్‌పెక్షన్, కళ్ల తదితర ఆనారోగ్య లక్షణాలు సంభవిస్తాయని వివరించారు. మరికొన్నిసార్లు మరణం సంభవించే ప్రమాదం ఉంటుందన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఎంఆర్ వాక్సిన్‌ను ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి మూడ శీరిష, గంప శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

13న జమాతుల్ ఉలామయ్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

పెద్దబజార్: ఈ నెల 13న దేశవ్యాప్తంగా శాంతి, ఐక్యత సోదర భావం జాతీయ సమైకృత కోసం అన్ని వర్గాల ప్రజలు రావాల్సిన అవసరం ఉందని జమాతుల్ ఉలామయ్ హిందూ ప్రతినిధులు మౌలానా సమి ఉల్లా అన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13న ప్రస్తుతం దేశంలో దళితులపై, ముస్లింలపై, క్రైస్తవులపై, సిక్కులపై భౌతికంగా శారీరకంగా మానసికంగా జరుగుతున్న దాడులు, వీటివల్ల దేశంలోని గంగ, జమున సంస్కృతిపై దాడిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఒక శాంతి మార్చ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పడాల రామారావు, బట్టు లక్ష్మణ్, సిద్దిరాములు, గైక్వాడ్, రాంచందర్, కృపాల్‌సింగ్, మహమ్మద్, అఫ్జల్, గంటజ్యోతి, పాస్టర్ జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌రాయ్ ఆలయంలో

సామూహిక కుంకుమార్చనలు

నిజామాబాద్ కల్చరల్: గాయత్రీనగర్‌లోని భీమ్‌రాయ్ ఆలయంలో శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. పండితులు ఆచార్య హరీష్‌జోషి, ఆలయ అర్చకులు యోగేష్‌జోషి మహిళలచే కుంకుమార్చనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో నిర్మాణదాత నందన్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారి మార్గం తిరుపతి, నాగరాజు, ప్రశాంత్, గాయత్రీనగర్ వాసులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న సుహాసినులు

విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి : సర్పంచ్ సాయిరెడ్డి

మోపాల్: విద్యార్థులు కష్టపడి చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ముదక్‌పల్లి సర్పంచ్ సాయిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకున్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చగలుగుతామన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ రమేష్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సాయిలు, టీఆర్ఎస్ నాయకులు బోడ మహేందర్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

కస్తూర్బా పాఠశాలలో 173 మంది విద్యార్థులు



సుమలత, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి, ధర్పల్లి

ఆంధ్రజ్యోతి: కస్తూర్బా పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?

ప్రత్యేక అధికారి: కస్తూర్బా పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 173 మంది విద్యార్థులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో విద్యార్థులకు మినరల్ వాటర్ సౌకర్యం అందిస్తున్నారా?

ప్రత్యేక అధికారి: ప్రస్తుతం పాఠశాలలో గల వాటర్‌ప్లాంట్ చెడిపోయింది. మినరల్ వాటర్‌ను బయట నుంచి తీసుకువచ్చి విద్యార్థులకు సరఫరా చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏమైనా నిర్వహిస్తున్నారా?

ప్రత్యేక అధికారి: 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తరగతులను నిర్వహిస్తున్నాం. వంద శాతం రిజల్ట్ కోసం ప్రయత్నిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

ప్రత్యేక అధికారి: పాఠశాలలో ప్రస్తుతానికి సిబ్బంది కొరత లేదు.

ఆంధ్రజ్యోతి: మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా?

ప్రత్యేక అధికారి: ప్రభుత్వం నుంచి వచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నాం. సోమవారం నుంచి శుక్రవారం వరకు మధ్యాహ్న భోజనంలో గుడ్డును అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారా?

ప్రత్యేక అధికారి: పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటాం. ప్రతీరోజు వాటి సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. - ధర్పల్లి

ముందుకు సాగని మోడల్ పాఠశాల వసతి గృహ భవనం



అర్ధాంతరంగా నిలిచిన వసతిగృహ భవనం ఇదే..

ధర్పల్లి: మండల కేంద్రంలో మోడల్ పాఠశాలలో వసతిగృహం అసంపూర్తిగా పడి ఉంది. వసతిగృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేసింది. ఏళ్లు గడుస్తున్నప్పటికీ పనులు అసంపూర్తిగా కొనసాగడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంతో పాటు ఎస్సెస్సీ విద్యార్థినుల కోసం వసతిగృహాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే భవన నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతీ విద్యాసంవత్సరం ఆరంభంలో వసతి గృహం అందుబాటులోకి వస్తుందని తల్లిదండ్రులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నప్పటికీ అసంపూర్తి పనులతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇతర మండలాల్లోగల ఆదర్శ పాఠశాలలో వసతిగృహాలను ప్రారంభించారని ఇక్కడ మాత్రం పనులు అర్ధంతరంగా నిలిచి పోయాయని తల్లిదం డ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులను వెంటనే ప్రారంభించి వసతి గృహాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

బాధితుడిని ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే

ధర్పల్లి: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన నూత్‌పల్లి మోహన్‌ను శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. మోహన్ కోరట్‌పల్లికి చెందిన రంజిత్‌తో గొడవపడటంతో మోహన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే బాధితుడిని పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించారు. ఎమ్మెల్యే వెంట మాజీ మైలారం సర్పంచ్ శంకర్ ఉన్నారు.

కొటాల్‌పల్లిలో రెవెన్యూ గ్రామసభ

ధర్పల్లి: మండలంలోని కొటాల్‌పల్లిలో శుక్రవారం తహసీల్దార్ రమేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామసభలో గ్రామస్తులు హాజరై రెవెన్యూకు సంబంధించి సమస్యలను వివరించారు. గ్రామంలో ప్రతీ రెవెన్యూ సమస్య ను పరిష్కరించి రెవెన్యూ రికార్డుల ప్రకారం భూముల వివరాలు నమోదు చేసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాలలో వీఆర్వో ఆధ్వర్యంలో ప్రతీ ఇంటికి వెళ్లి భూ వివరాలను తెలుసుకుంటున్నామన్నారు. పట్టాదారులు రెవెన్యూ సిబ్బందికి ఖచ్చితమైన సమాచారం ఇచ్చి రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలి

ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ



మాట్లాడుతున్న వనమాల కృష్ణ

జక్రాన్‌పల్లి: బీడీ కార్మికుల ఉపాధిని దెబ్బతీసే జీఎస్‌టీని బీడీ పరిశ్రమ నుంచి మినహాయించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జక్రాన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనమాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 7 లక్షల బీడీ కార్మికులు ఉండగా దేశంలో 60లక్షల మంది బీడీకార్మికుల కుటుంబాలు ఉన్నాయని జీఎస్టీ వల్ల వారి కుటుంబాలు రోడ్డునపడే ప్రమాదం ఉందన్నారు. ఈ జీఎస్‌టీ నుంచి బీడీపరిశ్రమను మినహాయించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జీఎస్‌టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. బీడీ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను మోదీ సర్కార్ అవలంబిస్తుందని ఆయన ఆరోపించారు. కార్మికుల చట్టాల సవరణ పేరుతో వారి హక్కులను కేంద్రం ప్రభుత్వం దెబ్బ తీస్తుందన్నారు. జీఎస్‌టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించి బీడీ కార్మికులకు కేంద్రం ఉపాధి కల్పించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్, జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్, కార్యదర్శి వెంకటి, రాష్ట్ర జిల్లా నాయకులు ఎం.ముత్తెన్న, బి.సూర్యశివాజి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి దాసు, సత్తెక్క, మల్లేష్, కిషన్, సుంకరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'వ్యవసాయ పొలాల గట్ల వద్ద టేకు స్టంపులను నాటాలి'

డిచ్‌పల్లి: రైతులు వ్యవసాయ పొలాల గట్ల వద్ద టేకుస్టంపులను ఏర్పాటు చేసుకొని అధిక లబ్ధి పొందాలని ఇందల్వాయి వ్యవసాయ అధికారి సంధ్య కోరారు. శుక్రవారం ఇందల్వాయిలో రైతులకు టేకు స్టంపులను ఆమె పంపిణీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా టేకుస్టంపులను ఏర్పాటు చేసుకొని రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. వ్యవసాయ పొలాల గట్ల మధ్యలో టేకు స్టంపులను నాటుకోవడం వల్ల స్థలం వృథా కాకుండా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాల అమలులో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం'

జక్రాన్‌పల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఆచరణలో అమలుకాని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు ప్రవేశపెట్టి వీటిని అమలుచేయకుండా పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జక్రాన్‌పల్లి మండల అధ్యక్షుడు సూర్య సురేష్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి, ఇతర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఈ పథకాలు అమలు కాకపోవడంతో పేదప్రజలకు అందడం లేదన్నారు. అర్హులైన రైతులకు డ్రిప్‌పైపులు అందడంలేదన్నారు. గురువారం మెండోరా మండలం పోచంపాడ్‌లో పునర్జీవన పథకం కార్యక్రమానికి సీఎం శంకుస్థాపన చేయగా సీఎం బహిరంగ సభకు ప్రైవేటు పాఠశాలలను బంద్ పాటించి పాఠశాలల బస్సులను సభకు తరలించడం ఎంతవరకు సమంజసమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం మాటలే తప్ప చేతల్లో పనులు చేయడంలేదని అన్నారు. ప్రవేశపెట్టిన పథకాలు అమలు కావడం లేదని, పేదప్రజలకు మోచేతికి బెల్లం పెట్టి వైకుంఠం చూపుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలోనే పేద ప్రజలకు ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన వారం దరికీ అందాయన్నారు.

సారంగపూర్ పాఠశాలలో ఎంఈవో తనిఖీలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగపూర్ ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాధికారి రాజగంగారెడ్డి తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం ప్రాథమిక పాఠశాలలో ప్రార్థనా సమయం నుంచి రెండు గంటల పాటు పాఠశాలలో గడిపారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తున్నారా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. ఇటీవల కాలంలో విద్యార్థులకు అం దిస్తున్న మధ్యాహ్న భోజనంలో తలెత్తిన సమస్యలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు సరుకులను రహస్యంగా తరలించడం, బియ్యాన్ని బయటకు తీసుకువెళ్లిన ఘటనపై విద్యారర్థులను, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయయులు సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలుంటాయని సూచించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన పదార్థాలు బయటకు తీసుకెళ్లవద్దని మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి నిర్వాహకులను సూచించారు.

సాయిబాబా ఆలయంలో డీఎస్ పూజలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని సాయిబాబా ఆలయంలో రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ పూజలు నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం డీఎస్ సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీకాంత్ శర్మ, మోహన్ శాలువా కప్పి సత్కరించారు.

'పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఓఎంఆర్ షీట్‌ల గల్లంతుపై వాస్తవాలు వెలికితీయాలి'



ఫిర్యాదు చేస్తున్న పీడీఎస్‌యూ విద్యార్థి నాయకులు

డిచ్‌పల్లి: తెలంగాణ యూనివర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశపరీక్ష ఓఎంఆర్ షీట్‌ల గల్లంతుకు సంబంధించి 14 ఓఎంఆర్‌షీట్‌లు గల్లంతయ్యాయని ఈ విషయంలో వాస్తవాలను నిగ్గుతేల్చాలని త్రిసభ్య కమిటీ చైర్మన్ యాదగిరికి పీడీఎస్‌యూ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సరిత, టీయూ అధ్యక్షుడు అన్వేష్, రాష్ట్ర నాయకులు సౌం దర్య, టీయూ ఉపాధ్యక్షులు సాయినాథ్, గణేష్, విజయ్‌లు విలేకరు లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2013-14 సంవత్సరానికి సంబంధించిన పీహెచ్‌డీ ప్రవేశపరీక్ష ఓఎంఆర్ షీట్‌ల గల్లంతు జరగడం వల్ల నిజాయితీగా పరీక్షలు రాసిన విద్యార్థులు నష్టపోయారని దీనివెనుక కొంతమంది అధ్యాపకులు, అధికారులకు సంబంధించిన వ్యక్తులు సీటు ఇవ్వాలనే కుట్రతోనే యూనివర్సిటీ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు వారు తెలిపారు. త్రిసభ్య కమిటీ సభ్యులు పై అధికారుల ఒత్తిళ్లకు లొంగకుండా ఓఎంఆర్ షిట్‌ల గల్లంతుకు పాల్పడిన వారిని తప్పక చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు పరిష్కారం కాదని దీని ద్వారా నిజాయితీగా పరీక్ష రాసి సీటు వస్తుందని భావించిన వారు ఇబ్బందులకు లోనవుతారన్నారు. వెంటనే వాస్తవాలను వెలికితీయాలని వారు డిమాండ్ చేశారు.

నేడు తొర్లికొండకు దేవానందస్వామి రాక

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లి కొండ గ్రామంలోని శీలతీర్థ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం చిన్న జీయర్ స్వామి శిష్యుడు దేవానందస్వామి వస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్‌గౌడ్, కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయంలో జరిగే ఉత్సవాల్లో దేవానందస్వామి పాల్గొని పూజలు చేస్తారన్నారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ఫుడ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛ పక్వాడ

రుద్రూరు: మండల కేంద్రంలోని ఫుడ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు శుక్రవారం రుద్రూరు ప్రాథమిక ఆసుపత్రిలో స్వచ్ఛ పక్వాడ నిర్వహించారు. ఆసుపత్రిలో ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను విద్యార్థులు తొలగించారు. సర్పంచ్ చంద్రశేఖర్ ఫుడ్అండ్‌టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కుమారస్వామి, రుద్రూరు తహసీల్దార్ డేవిడ్ బర్నాబాస్, ఉపతహసీల్దార్ మమత, సొసైటీ చైర్మన్ రాము, ఆసుపత్రి సూపర్‌వైజర్ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

హరితహారంలో 4లక్షల 60వేల మొక్కలను నాటాం..



జవేరియాతజీన్, మండల ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్, నవీపేట

ఆంధ్రజ్యోతి: హరితహారంలో భాగంగా ఇప్పటి వరకు మండలంలో ఎన్ని మొక్కలు నాటారు?

ఈసీ: మండలంలో 4లక్షల 63వేల 866 మొక్కలను నాటాలనే లక్ష్యం ఉండగా ఇప్పటి వరకు 4లక్షల 60వేల మొక్కలను నాటాం. మిగిలిన మొక్కలను ఈ వారం లోగా నాటుతాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలకు కిచెన్‌షెడ్లు మంజూరయ్యాయి?

ఈసీ: మండలంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలకు కిచెన్ షెడ్లు మంజూరయ్యాయి. జడ్పీహెచ్ఎస్ నాగేపూర్, జడ్పీహెచ్ఎస్ బినోల పాఠశాలలకు లక్ష 99వేల రూపాయల చొప్పున నిధులు మంజూరు కాగా నవీపేటలోని మోడల్ పాఠశాలలో కిచెన్‌షెడ్డు నిర్మాణానికి రూ.2.49 లక్షల 974రూపాయలు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఐహెచ్ఎల్ పథకం కింద ఎన్ని వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించారు?

ఈసీ: మండలంలో ఐహెచ్ఎల్ పథకం కింద 4100వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 2900వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించాం. మరో 1150వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణదశలో ఉండగా 50వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టలేదు.

-నవీపేట

సమస్యలకు కేరాఫ్ ఇందిరమ్మ కాలనీ



ఇందిరమ్మ కాలనీలో అధ్వానంగా ఉన్న రోడ్లు

నవీపేట: మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. కాలనీ ఏర్పడి సుమారు 10సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ సరైన రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టలేదు. ఇందిరమ్మ కాలనీలో సుమారు వందకుపైగా ఇళ్లు ఉండగా 400పైన జనాభా నివసిస్తున్నారు. ఇందిరమ్మ కాలనీలో సరైన రోడ్లు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో మురికి కాలువల నిర్మాణం ఇప్పటికీ చేపట్టకపోవడంతో మురుగు నీరు రోడ్లపైనే పారడంతో దోమలు, ఈగలకు నిలయంగా మారాయి. కాలనీలో సరైన నీటిసౌకర్యం లేదు. కాలనీలో ప్రస్తుతం మోటారు ఉండగా పైపులైన్ ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. కరెంటు ఉన్న సమయంలోనే తాగునీటి సరఫరా జరుగుతుందని కరెంటు లేని సమయంలో నీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఇందిరమ్మ కాలనీలో నీటి ట్యాంకు నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ ఈ పనులు పిల్లర్ల వద్దనే నిలిచిపోయాయి. నవీపేట నుంచి ఇందిరమ్మ కాలనీకి వెళ్లడానికి మధ్యలో అలీసాగర్ ప్రాజెక్టు కాలువ ఉంది. కాలనీకి వెళ్లడానికి ప్రస్తుతం ఉన్న రహదారి దూరం పెరిగిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా ఉన్న ఫంక్షన్ హాలు పక్కన ఇందిరమ్మ కాలనీకి వెళ్లడానికి గతంలో దారి ఉండేదని ఈ దారిని బాగుచేస్తూ అలీసాగర్ కాలువపై బ్రిడ్జిని నిర్మించినట్లయితే ఇదే ప్రాంతంలో ఉన్న మోడల్ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు సౌలభ్యంగా ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇందిరమ్మ కాలనీలో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

'గురుకుల పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి'



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, విద్యార్థులు

బోధన్: ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు జీ.శ్రీనివాస్, గౌతంకుమార్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలకు పక్కభవనాలు లేక అద్దెభవనాలు, షెడ్‌లలో కొనసాగించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గురుకులాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్యాణ్, శ్రీనివాస్, గంగాధర్, అశోక్, ప్రకాష్, మున్వర్ పాల్గొన్నారు.

విరిగిన విద్యుత్‌స్తంభం.. తప్పిన పెను ప్రమాదం



విరిగిన స్తంభానికి మరమ్మతులు చేస్తున్న దృశ్యం

రుద్రూరు: ఏళ్ల తరబడి ఉన్న విద్యుత్ స్తంభాలు తుప్పు పట్టే వరకు అధికారులకు కనిపించడం లేదు. దీంతో ఆ స్తంభాలు చిన్నపాటి గాలికే విరిగిపోతున్నాయి. ఈ సంఘటన రుద్రూరు మండలంలోని అంబం (ఆర్)గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం తుప్పుపట్టిన విద్యుత్‌స్తంభం విద్యుత్ సరఫరా అవుతున్న సమయంలోనే ఒక్కసారిగా విరిగిపోయింది. స్తంభం విరిగిపోవడంతో విపరీతమైన శబ్దం కావడంతో ఆ కాలనీవాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్తంభం పక్కనే ఉన్న నీళ్లట్యాంకుపై విరిగిపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఇలా గ్రామంలోనే తుప్పుపట్టిన స్తంభాలు ప్రధాన రహదారుల వెంట ఉన్నప్పటికీ వాటిని తొలగించడంలో విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ఆ విద్యుత్‌స్తంభాలు చిన్నపాటి గాలులు, వర్షాలకు తుప్పుపట్టి విరిగి పోతున్నాయి. వెంటనే తుప్పుపట్టిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో ముందుండాలి'

బోధన్‌రూరల్: డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో ముందుండాలని ఏరియా కో-ఆర్డినేటర్ రాచయ్య అన్నారు. శుక్రవారం బోధన్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. బోధన్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా విజయ భారతి, ఉపాధ్యక్షురాలుగా అలివేణి, కార్యదర్శిగా ఎర్రలక్ష్మీ, సహాయ కార్యదర్శిగా జ్యోతి, కోశాధికారిగా భూదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశం, గంగారాం, సీసీలు, మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లెన్స్ స్టోరీ

ఇరుకు రోడ్డును విస్తరించరూ..



ఇరుకుగా మారిన సరస్వతీనగర్ రోడ్డు

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని సరస్వతీనగర్ రోడ్డు ఇరుకుగా మారడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరస్వతీనగర్ ప్రాంతంలో ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఉండటంతో ఈ ప్రాంతం ఎప్పుడు రద్దీగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

'అమరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలి'

రుద్రూరు: తెలంగాణ జాయింట్‌యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం తలపెట్టిన అమరుల స్ఫూర్తియాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ రుద్రూరు, వర్ని మండలాల ఉమ్మడి అధ్యక్షుడు బలేందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం అమరుల స్ఫూర్తియాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచాలని, రైతు ఆత్మహత్యలు లేని సమగ్ర వ్యవసాయ విధానం, తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష సాధనకై ఈ యాత్ర చేపడుతున్నారని ఆయన అన్నారు. నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చింతలసాయిలు, బాబు, గాండ్లసాయిలు, రాజు, శంకర్ పాల్గొన్నారు.

'కామారెడ్డిలో దాడి అప్రజాస్వామికం..'

బోధన్‌టౌన్: జేఏసీ చైర్మన్ కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తి యాత్ర కామారెడ్డిలో కొనసాగుతుండగా విద్యార్థి సంఘాల నాయకులను, టీజీవీపీ నాయకులపై టీఆర్ఎస్ నాయకులు దాడిచేయడం అప్రజాస్వామికమని టీజీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పంపరినవీన్‌కుమార్ అన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన కార్యక్రమాలు చేసుకునే భావాస్వేచ్ఛహక్కు ఉంటే దానిని హరించే విధంగా టీఆర్ఎస్ నాయకులు అధికార పార్టీ దాహంతో దాడులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు.

'పట్టా పాసుపుస్తకాల్లో పేర్లు సరి చేసుకోవాలి'

రుద్రూరు: పట్టా పాసు పుస్తకాలలో పేర్లు సరిచేసుకోవాలంటే ఇదే మంచి అవకాశమని డిప్యూటీ తహసీల్దార్ మమత అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో భూవివరాల శుద్ధికరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని దీని ద్వారా రైతులు తమ పట్టా, పహణీలలో పేర్లు సరి చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని భూవివరాలు తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, ఆర్ఐ.సంధ్య, వీఆర్వో మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

'పంట రుణాలను రైతులు రెన్యూవల్ చేసుకోవాలి'

బోధన్: పంట రుణాలను రైతులు రెన్యూవల్ చేసుకోవాలని ఎస్‌బీఐ డీజీఎం శంకర్‌రావు అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని సాలూరలో రైతు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట రుణాలను రెన్యూవల్ చేసుకుంటే వడ్డీఉండదని పంట నష్టపరిహారం వర్తిస్తుందన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం వరకుమార్, బ్రాంచ్ మేనేజర్ బాలాజీ పాల్గొన్నారు.

'మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి'

బోధన్‌టౌన్: మత్తు పదార్థాలను విద్యార్థులు దూరంగా ఉండాలని బోధన్ ఎక్సైజ్ సీఐ రాములు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎక్సైజ్‌శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉందని డ్రగ్స్‌కు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఇన్‌చార్జి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ సూపరింటెండెంట్ వెంకటరెడ్డి, గంగాధర్, కళాశాల ప్రిన్సిపాల్ తుకారాం, వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్ పాల్గొన్నారు.

ఎక్లాస్‌పూర్‌లో భక్తి శ్రద్ధలతో గ్రామదేవతలకు పూజలు

కోటగిరి: మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో వర్షాలు కురియాలని గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. కందకుర్తి త్రివేణి సంగమం నుంచి గంగాజలాన్ని తీసుకువచ్చి గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. సర్పంచ్ సంజీవ్‌పటేల్, ఏఎంసీ చైర్మన్, గంగుపటేల్ పాల్గొన్నారు.

దోష రహిత రెవెన్యూ రికార్డులపై గ్రామసభలు

కోటగిరి: మండలంలోని లింగాపూర్, అడ్కాస్‌పల్లి, జల్లాపల్లి గ్రామాలలో శుక్రవారం దోషరహిత రెవెన్యూ రికార్డులపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విఠల్ మాట్లాడుతూ మండలంలోని 12గ్రామాలలో దోషరహిత రెవెన్యూ రికార్డులపై సర్వే నిర్వహించామన్నారు. సర్పంచులు స్వరూప, మహేష్, ఆర్ఐ.కృష్ణదత్తు, వీఆర్వో సాయిలు పాల్గొన్నారు.

బోధన్‌లో రెవెన్యూ గ్రామసభ

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలోని చావిడి వద్ద శుక్రవారం రెవెన్యూ రికార్డులపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గంగాధర్ మాట్లాడుతూ మాట్లాడుతూ దుద్యాల్, చెక్కితర్నా ప్రాంతాలలో రెవెన్యూ రికార్డులలో ఉన్న తప్పులను సరి చేసేందుకే సర్వే నిర్వహించామన్నారు. ఆర్ఐ., వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

'బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి'

వర్ని: బ్యాంకు రుణాలు పొందిన వారు సకాలంలో చెల్లించాలని ఇందిరాక్రాంతి పథం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నీలిమా పిలుపునిచ్చారు. వర్ని మండల కేంద్రంలోని ఐకేపీకార్యాలయంలో శుక్రవారం బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఐకేపీ ద్వారా స్త్రీనిధి రుణాలు అందజేస్తున్నామని స్త్రీనిధి ద్వారా పొందిన రుణాలు తిరిగి చెల్లించడంతో పాటు ఐకేపీ ప్రగతిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం భాస్కర్, వర్ని, రుద్రూరు, మోస్రా బ్యాంకుశాఖల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
నిజామాబాద్ అర్బన్
నిజామాబాద్ । శనివారం 12 ఆగస్టు 2017
నిజామాబాద్ దక్షిణం । నిజామాబాద్ ఉత్తరం

కానిస్టేబుళ్లను అభినందించిన సీపీ

ఖిల్లా: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద గురువారం జరిగిన సీఎం సభలో నిరసన తెలిపి కటౌట్ ఎక్కిన సర్పంచ్‌ను కాపాడిన కానిస్టేబుళ్లను పోలీసు కమిషనర్ కార్తికేయశర్మ అభినందించినట్లు తెలిసింది. సీఎం ప్రసంగిస్తున్న సమయంలో తమకు న్యాయం జరగడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ సమీపంలోని కటౌట్‌పైకి ఎక్కాడు. దీనిని గమనించిన పోలీసు కమిషనర్ కార్యలయంలో ఇన్‌వార్డ్‌లో పనిచేసే శ్రీనివాస్ అనే హోంగార్డ్ వెంటనే స్పందించారు. ఆయనను కిందకి దించేందుకు ముందుగా కటౌట్‌పైకి ఎక్కారు. ఆయన డిమాండ్లను ఒక చీటిపై రాసి కింద పోలీసు ఉన్నతాధికారులకు అందేలా చేశాడు. అనంతరం ఆయను కిందికి దించేందుకు మరో ఇద్దరు కానిస్టేబుళ్లు సైతం కటౌట్‌పైకి ఎక్కి ఆయనను కిందకు దించారు. ఓ వ్యక్తి ప్రాణం కాపాడేందుకు వెంటనే స్పందించినందుకు పోలీసు కమిషనర్ ఆయన చాంబర్‌లో శ్రీనివాస్‌ను అభినందించినట్లు సమాచారం.

గాయత్రీనగర్‌లో అన్నీ సమస్యలే

◆ చిన్నపాటి వర్షానికే రోడ్డు చిత్తడి ◆ గుంతలమయంగా రహదారులు ◆ వాహనదారుల ఇబ్బందులు


రోడ్డుపైనే నిలిచిన మురుగునీరు

పెద్దబజార్: నగరం మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెంది ఎనిమిది సంవత్సరాలు అవుతున్నా రోడ్లు, మురుగు కాలువల పరిస్థితి మాత్రం మారడం లేదు. రోడ్లపైకి మురుగునీరు వచ్చి కాలువలను తలపిస్తున్నాయి. డ్రైనేజీ నిర్మించి రోడ్లన్నీ గుంతలుగా చేశారు. కానీ ఇప్పటికి చాలా ప్రాంతాల్లో గుంతలు పూడ్చలేదు. చిన్నపాటి వర్షానికే మురుగు కాలువలోని చెత్త తొలగించకపోవడంతో నీరు రోడ్లపైకి చేరుతుంది. నగరంలోని 18వ డివిజన్‌లోని గాయత్రీ నగర్, సాయినగర్ కాలనీలలో కొద్ది పాటి వర్షానికే చెరువును తలపిస్తుంది. రోడ్లపై గుంతలు ఏర్పడటంతో ఆటోలు, బైకులు ఆ ప్రాంతం నుంచి వెళ్లాలంటే ఇబ్బందిగా మారింది. నీరు నిలిచిపోవడంతో ఆటోలు, బైకులు సగం వరకు మునిగిపోతున్నాయి. ఆ మురుగుకాలువలోని చెత్త చెదారాన్ని రోజూ వారీగా శుభ్రపరిస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. గాయత్రీనగర్‌లో రోడ్లపైన వర్షపునీరు ఆగడంతో రోడ్లు మొత్తం గుంతలు గుంతలుగా ఉండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ఈ గుంతలను పూడ్చటం లేదు. దీంతో కాలువలో మురుగు నీరు వర్షానికి రోడ్లపైకి, ఇండ్లలోకి వచ్చిచేరుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. రోడ్లపైన గుంతలు ఏర్పడి వర్షపునీరు మోకాళ్లలోతు ఏర్పడటంతో బైకులు, ఆటోలు, పాదచారులకు ఆటంకాలుగా గురవుతున్నారు. కాలనీలో మొత్తంగా చాలా చోట్ల అదే పరిస్థితి నెలకొంది. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ గుంతలు ఒక వైపు మురికి కాలువల ఆపరి శుభ్రత ఒక వైపు నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. నగర సుందరీకరణ కోసం మున్సిపల్ నుంచి వంద కోట్లు ఖర్చు చేస్తున్నా మున్సిపల్ కార్పొరేషన్ రోడ్లు పరిస్థితి దృష్టి సారించడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు రోడ్లపై వర్షపు నీరు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


పిచ్చిమొక్కలతో అస్తవ్యస్తంగా మారిన మురుగుకాలువ


రోడ్డుపై గుంతలో నిలిచిన వర్షపు నీరు

చిన్నపాటి వర్షానికే రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి..

చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ నీటితో నిండిపోతున్నాయి. రోడ్లమీద వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. మున్సిపల్ అధికారులు మురికి కాలువలను శుభ్రం చేసి రోడ్లపైన నీరు నిలువకుండా చూడాలి.

- గంగాధర్, కాలనీ వాసి

డివిజన్‌లో సమస్యలు లేకుండా చూస్తా..



16వ డివిజన్‌ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం తవ్విన రోడ్లతో ఇబ్బందులు ఉన్నాయి. డివిజన్‌లోని అన్ని కాలనీలలో డ్రైనేజీ నిర్మాణం 16లక్షలతో పూర్తి చేశాం. 5లక్షల బీటీ రోడ్లకు పూర్తి చేశాం. 5లక్షల కల్వర్టులతో పూర్తి చేశాం. ఇంకా ఒకకోటి 50 లక్షల రూపాయల పనులు మిగిలి ఉన్నాయి. టెండర్ పూర్తి గానే ఈ పనులు కూడా పూర్తి చేస్తాం. కోటగల్లిలోని మైసమ్మ దగ్గర లోని పార్కు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చాం. అన్ని కాలనీ సమస్యలు వెంటనే పూర్తి చేస్తాం. మా డివిజన్‌లో సమస్యలు లేకుండా చూస్తాం.

- ఎనగందుల మురళి - 16వ డివిజన్ కార్పొరేటర్

'జిల్లా సమస్యలపై ఊసెత్తని ముఖ్యమంత్రి కేసీఆర్'

పెద్దబజార్: జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్నందున రైతులు, కార్మికులు, విద్యార్థులు, ప్రజల సమస్యలపై మాట్లాడ తారని వాటి పరిష్కారం వైపు ప్రయత్నిస్తారని ఆశించిన వారికి నిరాశ మిగిలింది. భారత కమ్యూ నిస్టు పార్టీ (మార్క్సిస్ట్-లెనినిస్ట్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు వే ల్పూర్ భూమయ్య అన్నారు. శుక్రవారం నగరంలోని ద్వారకనగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పోచంపాడ్‌లో శ్రీరాంసాగర్ పునరుజ్జీవ కార్యక్రమానికి వచ్చారు కానీ జిల్లా సమస్యల గురించి కనీసం మాట్లాడకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఖండాంతర ఖ్యాతినితెచ్చిన బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం లేఆఫ్ ప్రకటించి 22 నెలలు గడిచిం దన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జెల్ల మురళి, జేపీ గంగాధర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో వర్షేష్టి యాగం

నిజామాబాద్ కల్చరల్: వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో జరుగుతున్న వర్షేష్టి యాగం శుక్రవారం భక్తిప్రపత్తులతో సాగింది. ఆచార్య వేదమిత్ర యజ్ఞ మంత్రాలను పఠించగా, మహంకాళ విజయ్‌కుమార్, గంగాదాస్‌లు యజ్ఞకృతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, గంగాకిషన్, తిరుమల రాజేశ్వర్, ప్రసన్న, తిరుమల శ్రీనివాస్, ఆకుల కిష్టయ్య, ప్రణవ్‌కుమార్‌శర్మ, ధనాలకోటి నర్సయ్య పాల్గొన్నారు.



యజ్ఞం చేస్తున్న దృశ్యం

నేడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

ఇందూరు: తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో జాగృతి కవితాంజలి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12న జిల్లా కేంద్రంలో కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా సాహిత్య విభాగం కన్వీనర్ తిరుమల శ్రీనివాస్ ఆర్య తెలిపారు. శుక్రవారం తెలంగాణ జాగృతి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎంపీ కవిత ఆదేశాల మేరకు జాగృతి కవితాంజలి శీర్షికన రాష్ట్ర వాప్తంగా 31 జిల్లాల్లో సాహితి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌లో జిల్లాకు చెందిన కవులతో కవిసమ్మేళనం జరుపుతామన్నారు. మధ్యాహ్నాం గం. 1.30లకు ప్రారంభమయ్యే కవిసమ్మేళనానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యులు కల్వకుంట్ల కవిత, గౌరవ అతిథిగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, సమన్వయకర్తగా జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనాచారి హాజరవుతారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తమ సాహితీ సేవలందించిన కవులు, రచయితలకు జాగృతి వేదిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి నరాల సుధాకర్, జిల్లా అధ్యక్షుడు అవంతికుమార్ రావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అపర్ణ, సంపత్, హరిష్ యాదవ్, సాయి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జాగృతి ప్రతినిధులు

సర్దార్ పాపన్న గౌడ్ జయంతి

పెద్దబజార్: సర్దార్ సర్వాయిపాపన్న గౌ డ్ మహారాజ్ 367వ జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని జైగౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు సుభాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 367 వ జయంతి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్ర గౌడ్, చిన్నగౌడ్, సంతోష్‌గౌడ్, మహేష్ గౌడ్, బానుగౌడ్, రామకృష్ణగౌడ్, శ్రీధర్‌గౌడ్, నటరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

16న బోధన్ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ డాక్టర్ల ఇంటర్వ్యూలు

పెద్దబజార్: బోధన్ ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేసేందుకు ఈ నెల 16న ఇంటర్వ్యూలు నిర్వ హిస్తున్నట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ఎంబీబీఎస్, స్పెషలిస్ట్ అభ్యర్థులు తమ దరఖాస్తులను 16న కలెక్టర్ చాంబర్‌లో ఉదయం ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

దాడి చేసిన గూండాలను అరెస్టు చేయాలి

◆ సీపీఐ డిమాండ్

పెద్దబజార్: కామారెడ్డి జిల్లాలో అమరుల స్ఫూర్తియాత్ర నిర్వహిస్తు సభ నిర్వహించుకుంటున్న వారిపై దాడిచేసిన గూండాలను అరెస్టు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కంజర భూమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డిలో టీఆర్‌ఎస్ గుండాలు టెంట్ పీకేసి అందులో పాల్గొన్న వారిపై విచక్షణ రహితంగా దాడిచేసి కొట్టి గాయపర్చిన వారిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమరుల స్ఫూర్తి యాత్ర నిర్వ హిస్తున్న జేఏసీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను, 300 మందిని అడ్డుకోవడం టీఆర్‌ఎస్ కార్యకర్తల అహంకారానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య, బోసుబాబు, రాజన్న పాల్గొన్నారు.

బీజేపీలో నియామక పత్రాల అందజేత

పెద్దబజార్: నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం పలు కమిటీల నాయకులను ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త నియామక పత్రాలు అందజేశారు. బీజేపీ నగర ఉపాధ్యక్షులుగా పి.సంగమేశ్వర్‌రెడ్డి, బీజేపీ ఐదవ జోన్ అధ్యక్షుడు మేగావత్‌రవిరాథోడ్, నగర మెడికల్ సెల్ కన్వీనర్‌గా హరీష్ కుమార్‌ను ఎన్నుకున్నారు. బీజేపీ నగర అధ్యక్షుడు యెండల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు భరత్ భూషన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు న్యాలంరాజు, నాయకులు స్వామి యాదవ్, లక్ష్మీనారాయణ, రుషి, సత్యనారాయణ, జశ్వంత్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న యెండల